# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY





అంధ యువతికి అండగా సీఎం చంద్రబాబు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 28 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 27/ పేజీలు : 8 / వెల : రూ.5/-



# ఉగాదికి పీ4 అమలు

- నాలుగు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు
- ఆగస్టు నాటికి 5 లక్షల కుటుంబాల ధ్రువీకరణ లక్ష్యం
- 40 లక్షల కుటుంబాల వారు అర్హులని అంచనా
- కార్యక్రమం అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అట్టడుగున ఉన్న పేదలను ఆదుకోవడమే పథకం లక్ష్యమని వెల్లడి

**అమరావతి:** అట్టడుగున ఉన్న పేదల సాధికారతకు ఉద్దేశించిన పీ 4 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉగాది నుంచి అమలు చేయనుంది. తొలిగా ఎంపిక చేసిన 4 గ్రామాల్లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. ఈ గ్రామాల్లోని 5,869 కుటుంబాలు లబ్ధిపొందుతాయి. సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలు... సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలబడటమే పీ 4 విధాన ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో గురువారం పీ 4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్–బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ 4 అమలు తీరును అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ వివరాలు ఇవి.. ఇప్పటికే పథకాలు పొందుతుంటే మార్పులు చేయబోరు.. పీ 4 విధానం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న సమాచారం, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభల ధ్రువీకరణ ద్వారా గుర్తిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలు పీ 4కు అర్హులుగా ప్రాథమికంగా అధికారులు అంచనావేస్తున్నారు.



తొలివిడతగా ఇప్పటికే రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే నిర్వహిస్తున్నారు. ఇది మార్చి 2వ తేదీ నాటికి పూర్తికానుంది. ఈ జిల్లాల్లో మొత్తం 52 లక్షల కుటుంబాలు ఉంటే ఇప్పటికి 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయింది. రెండో విడతగా మిగిలిన 16 జిల్లాల్లో మార్చి 8వ తేదీ నుంచి సర్వే ప్రారంభించి 18న పూర్తి చేస్తారు. 16 జిల్లాల పరిధిలో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. ఈ సర్వేలు అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప..ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల్లో ఎలాంటి మార్పులు చేయబోరు. అనుసంధానించడమే ప్రభుత్వ పాత్ర.. లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫారంలో ఆయా కుటుంబాల వివరాలను పొందుపరుస్తారు. లబ్ధిపొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్ వరకే పరిమితమవుతుంది. ఇందులో ఎలాంటి ఒత్తిడీ ఉండదు. స్వచ్ఛందంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావొచ్చు. ఉగాదికి పీ 4ను ప్రారంభించి ఆగస్టు నాటికి 5 లక్షల కుటుంబాలను సమృద్ధి బంధనమ్‌లో నమోదు చేయించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



## జాతీయ క్రీడలు ఏపీలో జరుగుతాయా..?

**సీఎం చంద్రబాబుతో పిటీ ఉష భేటీ..**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుతో భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష సమావేశమయ్యారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర క్రీడా అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం, భవిష్యత్ ప్రణాళికలపై చంద్రబాబు, పీటీ ఉషా విస్తృతంగా చర్చించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల కొత్త క్రీడా విధానాన్ని ప్రకటించారు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష సమావేశమయ్యారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర క్రీడా అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం, భవిష్యత్ ప్రణాళికలపై చంద్రబాబు, పీటీ ఉషా విస్తృతంగా చర్చించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల కొత్త క్రీడా విధానాన్ని ప్రకటించారు.. దీని ద్వారా క్రీడాకారులకు విశేష ప్రోత్సాహకాలు అందించబడనున్నట్లు ..2వ పేజీలో



## అవును రాజా.. చెప్పుడు మాటలు విన్నా..

**తప్పు చేశా.. అప్పుడేదో అలా మాట్లాడేశా**

- పశ్చాత్తాప పడుతున్నా.. ఎస్పీ ఎదుట అంగీకరించిన పోసాని
- విచారణకు సహకరించకుండా తొలుత మొండితనం
- 9 గంటల పాటు ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు
- ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులకు
- చేతులెత్తి నమస్కరిస్తున్న పోసాని కృష్ణమురళి

'మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా.

2లో

**అమరావతి :** 'మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదు' అని వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది? వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని

## సరస్వతి పవర్‌లో వాటాలన్నీ నావే
# వాళ్లకేమీ లేవు

**జగన్, భారతి అనవసరంగా షర్మిలను లాగుతున్నారు**

- ఆస్తి వివాదాలతో నన్ను కోర్టులో నిలబెట్టారు
- పిటిషన్ విచారణార్హం కాదు..ఎన్‌సీఎల్‌టీలో విజయమ్మ కౌంటరు




**హైదరాబాద్ :** జగన్, భారతిలకు సరస్వతిలో ఉన్న వాటాలన్నీ నా పేరిట బదిలీ అయ్యాయి. ప్రస్తుతం వారికి వాటాలేవీ లేవు. అందువల్ల ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసే అర్హత వారికి లేదు. విజయమ్మ సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులోకి షర్మిలను అనవసరంగా లాగుతున్నారని.. జగన్, భారతిరెడ్డి ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్‌కు వైఎస్ విజయమ్మ నివేదించారు. సరస్వతి లిమిటెడ్‌తో గానీ, గిఫ్ట్‌డీడ్‌తో గానీ షర్మిలకు సంబంధం లేదని, అయినా తన కుమారుడు జగన్, కోడలు భారతిరెడ్డి.. షర్మిలను వాటాల బదలాయింపు వివాదంలోకి లాగుతున్నారన్నారు. జగన్‌కు, షర్మిలకు ఉన్న ఆస్తి వివాదాలను ఇక్కడ తీసుకురావడం ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టించడానికేనన్నారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులు తనవేనని, వారిద్దరి ఆస్తి వివాదాలతో నన్ను కోర్టులో నిలబెట్టారని పేర్కొన్నారు. పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని.. తనను ఇంత ఆవేదనకు గురిచేయడం జగన్, భారతిలకు సరికాదన్నారు. సరస్వతి వాటాల కొనుగోలు, గిఫ్ట్‌డీడ్ ద్వారా వచ్చిన వాటాలన్నీ చట్టప్రకారం తన పేరిట బదలాయించారని, షర్మిల భవిష్యత్తు ప్రయోజనాల కోసం గిఫ్ట్‌డీడ్‌ను తనపై విశ్వాసంతో చేసి ఇచ్చాననడం అవాస్తవమని పేర్కొన్నారు. ప్రస్తుతం సరస్వతిలో జగన్, భారతిలకు వాటాలేమీ లేవని, ఇందులో 99.75% వాటాలు తనవేనని విజయమ్మ స్పష్టం చేశారు. కుటుంబవివాద అవగాహన పత్రం ఆధారంగా కంపెనీ చట్టం కింద జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీలు వేసిన పిటిషన్లు చెల్లుబాటు కావని, భారీ జరిమానాతో కొట్టేయాలని కోరారు. సరస్వతిలో అనుమతి లేకుండా జరిగిన వాటాల బదలాయింపును నిలిపివేయాలని, వాటాదారుల రిజిస్టర్‌లో పేర్లను మార్చి తన వాటాను పునరుద్ధరించాలని కోరుతూ జగన్, భారతిరెడ్డి దాఖలుచేసిన పిటిషన్‌లో ప్రతివాదిగా ఉన్న విజయమ్మ కౌంటరు దాఖలు చేశారు. విజయమ్మ పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి.

**వ్యక్తిగత వివాదాలతోనే పిటిషన్...** జగన్‌కు, షర్మిలకు మధ్య ఉన్న రాజకీయ, వ్యక్తిగత వివాదాల కారణంగానే ఈ పిటిషన్ దాఖలుచేశారని విజయమ్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సెక్షన్ 59ను తప్పుగా అన్వయిస్తున్నారని తెలిపారు. జగన్‌కు, షర్మిలకు విభేదాలున్నా ఈ కంపెనీ పిటిషన్‌కు దాంతో సంబంధం లేదన్నారు. చట్టప్రకారం కార్పొరేట్, వాటాదారుల హక్కులకు సంబంధించిన సెక్షన్ 59ను వ్యక్తిగత కక్ష సాధింపులకు వినియోగించరాదని పేర్కొన్నారు. సరస్వతిలోని 46.71 లక్షల వాటాలను సండూర్ కంపెనీ, 71.50 లక్షల వాటాలను క్లాసిక్ రియాల్టీ తనకు విక్రయించడంతో మొత్తం 1.21 కోట్ల ఈక్విటీ వాటాలతో 48.99% దక్కించుకున్నానన్నారు. 2021 జులై 26న జగన్, భారతి రెండు ..2వ పేజీలో

## ఆర్థిక వ్యవస్థకు... ఆలంబన

- అభివృద్ధికి, సంక్షేమానికీ నిధులు
- సూపర్ సిక్స్‌లో కీలకమైనవి ఈ ఏడాది అమలు
- కూటమి ప్రభుత్వ తొలి పూర్తిస్థాయి బడ్జెట్ నేడే
- సుమారు రూ.3.24 లక్షల కోట్ల అంచనాలు?

**అమరావతి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శుక్రవారం సమర్పిస్తోంది. ఉదయం 10 గంటలకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో, కొల్లు రవీంద్ర శాసనమండలిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు, మండలిలో నారాయణ ప్రవేశపెడతారు. సుమారు రూ. 3.24 లక్షల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆస్కారం ఉంది. ఐదేళ్ల వైకాపా పాలనలోని ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి పునర్ నిర్మాణం దిశగా అడుగులు వేయించడంలో, ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టే క్రమంలో ఇదే కీలక బడ్జెట్. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలుకు ఈ బడ్జెట్ ప్రాధాన్యం



ఇవ్వబోతోంది. కూటమి ప్రభుత్వ ఎన్నికల మ్యానిఫెస్టో అమలుకు, సూపర్‌సిక్స్‌లో కీలక సంక్షేమ పథకాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. 2025–26 ఆర్థిక

# సరస్వతి పవర్‌లో వాటాలన్నీ నావే...వాళ్లకేమీ లేవు

(మొదటిపేజి తరువాయి)

దానపత్ర ఒప్పందాలు (గిఫ్ట్‌డీడ్) తనకు చేసి ఇచ్చారన్నారు. వీటి ప్రకారం సరస్వతిలో జగన్‌కు చెందిన 74.26లక్షల వాటాలు, భారతికి చెందిన 40.50 లక్షల వాటాలను తనకు బదిలీచేసినట్లు తెలిపారు. గిఫ్ట్‌డీడ్‌లో వాటా సర్టిఫికెట్ల ఫోలియో నంబర్లను కూడా పేర్కొన్నారని చెప్పారు. తనతో క్లాసిక్ రియాల్టీ 2021 జులై 23న వాటా కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ వ్యవహారంలో క్లాసిక్ రియాల్టీ, సరస్వతి పవర్, తాను మాత్రమే పార్టీలుగా ఉంటామన్నారు. సరస్వతి పవర్‌లోని 11.37 లక్షల వాటాలను రూ.3.07 కోట్లకు క్లాసిక్ రియాల్టీ తనకు బదిలీ చేసిందన్నారు. వాటాలను తన పేరుతో బదలాయించాలంటూ గత ఏడాది జూన్ 14న సరస్వతి కంపెనీకి రాసిన లేఖ ఆధారంగా అన్ని అంశాలనూ పరిశీలించి తనపేరుతో బదలాయించిందని తెలిపారు. ఈ విషయాన్ని గత ఏడాది జులై 2న బోర్డు సమావేశంలో ఉంచగా డైరెక్టర్లు బదలాయింపునకు ఆమోదం తెలిపారన్నారు. దీంతో కంపెనీ సభ్యుల జాబితాలో తన పేరు నమోదైందని చెప్పారు. వాటాల బదలాయింపు, తన హక్కుల గురించి ప్రశ్నించడానికి కారణాలు లేవన్నారు. ఇప్పుడు కంపెనీలో 99.75% వాటా పొందానని స్పష్టం చేశారు. చట్టబద్ధంగా బదలాయింపు జరిగిన వాటాలపై ప్రస్తుత పిటిషన్ చట్టప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని.. వ్యక్తిగత, రాజకీయ వివాదాలను కార్పొరేట్ వ్యవహారాల్లోకి లాగడం చట్టవిరుద్ధమే కాకుండా సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు.

**పిటిషన్ వేసే అర్హత జగన్‌కు లేదు...** జగన్, భారతిలకు సరస్వతిలో ఉన్న వాటాలన్నీ తన పేర బదిలీ కావడంతో ప్రస్తుతం వారికి వాటాలేవీ లేవని పేర్కొన్నారు. అందువల్ల ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసే అర్హత వారికి లేదని పేర్కొన్నారు. జగన్‌కు, షర్మిలకు చెందిన ఆస్తి వివాదాలతో ఈ పిటిషన్‌కు సంబంధం లేదన్నారు. వారిద్దరి మధ్య విభేదాలు తన హక్కులపై ప్రభావం చూపవని స్పష్టం చేశారు. షర్మిల ప్రయోజనాల కోసం వాటాలను తన వద్ద ఉంచానని జగన్ చెప్పడం అవాస్తవమని తెలిపారు. గిఫ్ట్‌డీడ్‌లో షర్మిల ప్రయోజనాల కోసం అంటూ ఎలాంటి షరతులు లేవని, అవాస్తవాలతో ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం



చేస్తున్నారన్నారు. కోర్టులో తేలిన తర్వాత గిఫ్ట్‌డీడ్ అమల్లోకి వస్తుందనడమూ అవాస్తవమేనని, దీనికి సంబంధించి తమ మధ్య ఎలాంటి అవగాహన లేదన్నారు. స్వచ్ఛందంగా గిఫ్ట్‌డీడ్‌లు అమలుచేసి ఇప్పుడు లేని షరతులు పెట్టడం చెల్లుబాటు కాదన్నారు. భవిష్యత్తు తేదీల్లో షర్మిల కోసం వాటాలను బదిలీ చేశామనడం, వాటాల పత్రాలను ఇవ్వలేదనడం కూడా వాస్తవం కాదని తెలిపారు. వాటాపత్రాలు కనిపించకపోవడంతో కంపెనీకి బాండ్ సమర్పించి చట్టప్రకారం తన పేర బదలాయించుకున్నానని చెప్పారు. సంబంధం లేని అవగాహన ఒప్పందాన్ని తెరపైకి తీసుకువచ్చి ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.

**కోర్టు ఉత్తర్వులుంటే ఎలా బదిలీ చేశారు...** ఆస్తుల కేసుల్లో వాటాలపై యథాతథస్థితి ఉందని జగన్ చెబుతున్నారని, అది అవాస్తవమని.. గుంటూరు జిల్లాలోని ఆస్తులపై ఆ ఉత్తర్వులున్నాయని చెప్పారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన కేసులో గుంటూరులో సరస్వతి ఆస్తుల జప్తు జరిగిందని, అంతేగానీ వాటాలను ఈడీ జప్తు చేయలేదన్నారు. జగన్ చెబుతున్నట్లు యథాతథస్థితి ఉత్తర్వులుంటే తనకు గిఫ్ట్‌డీడ్ ఎలా చేసి ఇస్తారు, వాటాల విక్రయ ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. అప్పుడు లేని కోర్టు ఉత్తర్వులను ఇప్పుడు తెరపైకి తీసుకొచ్చి వాటాల బదలాయింపును రద్దు చేయాలనడం సరికాదన్నారు.

**పిటిషన్ విచారణార్హం కాదు...** వాటాల బదలాయింపు వ్యవహారంలో జగన్, భారతి దాఖలుచేసిన పిటిషన్ విచారణార్హం కాదని తెలిపారు. జగన్ తన కుటుంబ వివాదాల పరిష్కారంలో భాగంగా కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద పిటిషన్ దాఖలుచేశారని, కుటుంబ వివాదాల పరిష్కారానికి ఈ సెక్షన్ పరిధిని విస్తరించరాదన్నారు. 2019 ఆగస్టు 31న కుదిరిన అవగాహన ఒప్పందం ఆధారంగా జగన్ పిటిషన్ దాఖలుచేశారని, కుటుంబ వివాదం పరిష్కారంలో భాగంగా అవగాహన ఒప్పందం కుదిరిందని తెలిపారు. కుటుంబ వివాదంలో ఏదైనా భిన్నాభిప్రాయం వ్యక్తమైతే కంపెనీ చట్టం కింద పరిష్కరించే పరిధి ట్రైబ్యునల్‌కు ఉండదన్నారు. 2021 జులై 26 నాటి దానపత్రం ప్రకారం సరస్వతి వాటాలకు పూర్తిస్థాయి యజమాని తానేనని పేర్కొన్నారు. దానపత్రంలోని నిబంధనలకు ఈ పిటిషన్ విరుద్ధమన్నారు. షర్మిల ప్రయోజనాల కోసం వాటాలను తన వద్ద ఉంచినట్లు రికార్డుల్లో ఎక్కడా పేర్కొనలేదని, ఇలాంటి ప్రయోజనాలు ఎక్కడా రిజిస్టర్ కాలేదన్నారు. ప్రయోజనాలపై ఏవైనా వివాదాలు తలెత్తినా సెక్షన్ 59 కింద పరిష్కరించే పరిధి లేదన్నారు. వాటాలను గిఫ్ట్‌డీడ్ ద్వారా అప్పగిస్తూ వాటిపై హక్కులను వదులుకున్న జగన్ కంపెనీ పిటిషన్ ద్వారా వాటాలను పునరుద్ధరించాలంటూ మళ్లీ ఈ పిటిషన్ దాఖలు చేయడానికి కారణం లేదన్నారు. జగన్‌కు చట్టపరమైన హక్కులు ఉన్నప్పుడే సెక్షన్ 59 ప్రకారం వాటాలను సవరించాలని కోరవచ్చని, ఒక్కసారి వాటాలపై యాజమాన్య హక్కులను బదిలీ చేశాక జగన్‌కు చట్టపరమైన హక్కులేవీ ఉండవన్నారు. వాస్తవ యజమానికి వ్యతిరేకంగా సెక్షన్ 59ను చట్టవిరుద్ధంగా వినియోగించలేరని, అందువల్ల ఈ పిటిషన్ విచారణార్హం కాదని, జరిమానాతో కొట్టేయాలని కోరారు.

# ఆర్థిక వ్యవస్థకు ఆలంబన

(మొదటిపేజి తరువాయి)

సంవత్సరంలోనే అమరావతి రాజధాని నిర్మాణానికి అడుగులు పడబోతున్నాయి. ఇందుకు సింహభాగం కేటాయింపులు ఉంటాయి. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాల్సి ఉన్నందున కేంద్ర సాయంతో చేపట్టే ఈ పథకానికి నిధులు దక్కనున్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, మధ్యాంధ్రలోని కరవు ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు సాగు, తాగు నీరందించే సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు ఉంటాయి.

**సూపర్‌సిక్స్‌లో ప్రధాన అడుగులు...** ఎన్నికలకు ముందు.. సూపర్‌సిక్స్ పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కూటమి హామీ ఇచ్చింది. ఇప్పటికే కొన్ని పథకాలు అమలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 'తల్లికి వందనం' పేరుతో చదువుకుంటున్న పిల్లల తల్లులకు ఆర్థికసాయం చేయనున్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఈ సాయం అందుతుంది. మే నెలలో ఈ పథకం అమలుచేస్తామని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారు. మరోవైపు 'అన్నదాతా సుఖీభవ' కింద రైతులకు రూ.20వేల ఆర్థికసాయం అందించనున్నారు. కేంద్రం రూ.6వేలు ఇస్తే రాష్ట్రప్రభుత్వం రూ.14వేల వరకు ఇస్తోంది. దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లు ఇవ్వనున్నారు.

**విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట...** ప్రస్తుత బడ్జెట్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాలకు భారీగా నిధులు కేటాయించనున్నారు. వ్యవసాయరంగంలో వైకాపా ప్రభుత్వంలో రైతులకు ఉపకరణాలేవీ అందించలేదు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అవసరమైన సామగ్రి అందించేందుకు సిద్ధమవుతోంది. రుణసంక్షోభంలో చిక్కుకున్న రైతులను ఆదుకునేందుకు రూ.100 కోట్లతో ప్రత్యేకనిధి ఏర్పాటు చేస్తారు. వైద్యరంగానికి కేంద్రం నుంచి కొన్ని పథకాల పరంగా సాయం అందే అవకాశం ఉంది. మరోవైపు కేంద్ర ప్రాయోజిత పథకాలను అన్నింటినీ గాడిలో పెట్టారు. ఆ పథకాలకు 40% రాష్ట్ర వాటా నిధులు కేటాయించనున్నారు. ఆ పథకాలు అమలైతే జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికకు కేటాయింపులు ఉంటాయి. స్వయం ఉపాధి పథకాలు, వాటిలో రాయితీలు, యూనిట్ల స్థాపనకు వీలుకల్పించే కార్యక్రమాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉంటుంది.

**కరవు ప్రాంతాల ప్రాజెక్టులకు పెద్ద పీట**

పోలవరంతో పాటు వెలిగొండ ప్రాజెక్టుకూ ప్రాధాన్యం ఉంటుంది. హంద్రీనీవా సుజల స్రవంతి, కుప్పం బ్రాంచి కాలువ, వంశధార, వంశధార నాగావళి అనుసంధానం, చింతలపూడి ఎత్తిపోతల, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వనున్నారు. ప్రధానంగా గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా డెల్టాల ఆధునికీకరణపైనా దృష్టి సారిస్తారు.

**తొలిసారి బడ్జెట్ పుస్తకాల ముద్రణ బంద్!**

బడ్జెట్(2025-26) సందర్భంగా రాష్ట్ర ఆర్థికశాఖ కొత్త సంస్కరణ తీసుకువస్తోంది. ప్రస్తుత బడ్జెట్ పుస్తకాల ముద్రణకు స్వస్తి పలికింది. ఆ వివరాలన్నింటినీ పెన్‌డ్రైవ్ రూపంలో సభ్యులకు, మీడియాకు ఇవ్వనుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రసంగం చేస్తారు. సభలో బడ్జెట్ చదివే సమయంలో సభ్యులు చూసుకునేందుకు వీలుగా ఆ ప్రసంగం పుస్తకం ఒక్కటే ముద్రించి సభ్యులకు, మీడియాకు అందించాలని నిర్ణయించారు. బడ్జెట్‌కు సంబంధించి ఇతరత్రా అనేక వివరాలు సుమారు 28 రకాల పుస్తకాలు ముద్రించేవారు. వీటితో పాటు ప్రతి ప్రభుత్వశాఖ తన మంత్రిత్వశాఖ అంశాలతో పుస్తకాలు వెలువరించేవి. బడ్జెట్ డిమాండ్లు, గ్రాంట్లు, బడ్జెట్ స్వరూపం అన్న పేరుతో ఆ శాఖ కేటాయింపులు ఒక పుస్తకం, అప్పటి వరకు ఆ ప్రభుత్వశాఖ సాధించిన ఫలితాలతో ఒక పుస్తకం ముద్రించేవారు. పైగా అవి తెలుగు, ఆంగ్లంలో కూడా ముద్రించేవారు. వీటి వ్యయం చాలా ఎక్కువ ఉంటోందని ఆర్థికశాఖ అధికారులు భావించారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత పెరిగింది. ఈ నేపథ్యంలో వాటి ముద్రణకు స్వస్వి పలికి ఖర్చు తగ్గించుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

# జాతీయ క్రీడలు ఏపీలో జరుగుతాయా..?

**(మొదటిపేజి తరువాయి)** తెలిపారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, వెండి పతకానికి రూ.5 కోట్లు, కాంస్య పతకానికి రూ.3 కోట్లు నగదు బహుమతులు ఇవ్వనున్నారు. అంతేకాక, క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ద్వారా అవకాశాలు కల్పించనున్నారు. ఈ విధానం ద్వారా గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యం.

**2029 జాతీయ క్రీడల ఆతిథ్యం..** 2029లో ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ క్రీడలను నిర్వహించాలనే ఆకాంక్షను పిటీ ఉషా తో సీఎం చంద్రబాబు వ్యక్తపరిచారు. ఈ క్రీడలు రాష్ట్ర క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అమరావతిలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో క్రీడా నగరాన్ని (స్పోర్ట్స్ సిటీ) నిర్మించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

**భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) ప్రాంతీయ కేంద్రం...** రాష్ట్రంలో సాయ్ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఈ కేంద్రం స్థాపనకు పి.టి. ఉషా మద్దతును సీఎం చంద్రబాబు కోరారు. కాకినాడ, గుంటూరు, విశాఖపట్నంలో జాతీయ స్థాయి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా క్రీడాకారుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యం..

**అమరావతిలో క్రీడా నగరం అభివృద్ధి..** అమరావతిలో సుమారు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 60 ఎకరాల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుండి ఆర్థిక సహాయం పొందాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి..** ప్రతి గ్రామంలో మైదానాలను ఏర్పాటు చేసి, క్రీడలను క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా యువతను క్రీడాపై ఆకర్షించడం లక్ష్యం. అమరావతి, విశాఖపట్నం, తిరుపతిలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలను నిర్మించడం ద్వారా క్రీడాకారులకు అత్యాధునిక మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సమగ్ర ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా రంగంలో విశేష అభివృద్ధిని సాధించి, ప్రతిభావంతమైన యువ క్రీడాకారులకు ఉత్తమ అవకాశాలను అందించేందుకు కృషి చేస్తోంది.

# అంధ యువతికి అండగా సీఎం చంద్రబాబు..

## పెళ్లి ఖర్చుల కోసం రూ. 5లక్షల ఆర్థిక సాయం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. సాయం కోరి వచ్చిన అంధ యువతికి 'నేనున్నా' అంటూ భరోసా నిచ్చారు. తన పెళ్లి ఖర్చుల కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. తద్వారా ఆ అంధ యువతి కళ్లల్లో ఆనందాన్నినింపారు.**



కుప్పం మండలం రాళ్లబుదుగూరుకు చెందిన ఆర్.నాగమణి దేవుడి చిన్నచూపుతో అంధురాలిగా జన్మించింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యం, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంఏ వరకూ చదువుకుంది. ఆమె అంధురాలు కావడం, కుటుంబం ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉండటంతో వివాహమవ్వడం భారంగా మారింది. అయితే ఆ కుటుంబ ధీన పరిస్థితిని అర్థం చేసుకుని శాంతిపురం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన భూపతి అనే యువకుడు నాగమణిని మనువాడేందుకు ముందుకొచ్చాడు. ఇటీవల నాగమణి ముఖ్యమంత్రిని భూపతితో కలిసి వచ్చి తన వివాహానికి ఆర్థిక సాయం చేయాలని కోరింది. స్పందించిన సీఎం చంద్రబాబు వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలు ప్రకటించారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి చెక్కు అందుకున్నారు. నాగమణిని వివాహం చేసుకుని తోడ్పాటుగా ఉండేందుకు ముందుకువచ్చిన భూపతిని సీఎం చంద్రబాబు అభినందించారు. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. భయపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని యువతికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఆప్యాయతతో పలకరించడంతో అంధ యువతి ఎంతో సంతోషం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా బిజి బిజీగా ఉంటున్నారు చంద్రబాబు నాయుడు. అదే సమయంలో కుప్పం వాసులకు ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తున్నారు. కుప్పంలో అందుబాటులో లేకపోయినా అక్కడి ప్రజలు నేరుగా తనకు సమస్యలు విన్నవించుకునే ఏర్పాట్లు చేశారు. గ్రామాలకు చెందిదన సమస్య అయినా.. వ్యక్తిగత సమస్య అయినా చంద్రబాబుకు చెప్పుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఈ వ్యవహారాలన్నీ కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ గా ఎమ్మెల్సీ శ్రీకాంత్ దగ్గరుండి చూసుకుంటున్నారు. ఆయన ద్వారా ప్రజలకు చంద్రబాబు అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నారు.

# 'అపరిచితుడు'ని మించిపోయిన పోసాని

**అపరిచితుడు సినిమాలో కథానాయకుడు విక్రమ్.. రామంగా, రెమోగా,**
**అపరిచితుడిగా రకరకాలుగా ప్రవర్తిస్తూ పోలీసు అధికారి ప్రకాష్‌రాజుకు పిచ్చెక్కిస్తాడు.**
**అరెస్టు చేయడానికి హైదరాబాద్ వెళ్లిన పోలీసులకు బెదిరింపులు**
**అసలు మీరు పోలీసులేనా అంటూ మొదట్లో రచ్చ**
**'దండం పెడతా.. నన్ను వదిలేయండి' అంటూ అంతలోనే వేడుకోలు**
**దారి పొడవునా ముప్పుతిప్పలు పెట్టిన వైకాపా నేత**



**అమరావతి:** అపరిచితుడు సినిమాలో కథానాయకుడు విక్రమ్.. రామంగా, రెమోగా, అపరిచితుడిగా రకరకాలుగా ప్రవర్తిస్తూ పోలీసు అధికారి ప్రకాష్‌రాజుకు పిచ్చెక్కిస్తాడు. వైకాపా హయాంలో అధికార మదంతో పేట్రేగిపోయి, అత్యంత అసభ్య వ్యాఖ్యలతో ప్రతిపక్ష నేతలపై మాటల దాడి చేసిన ఆ పార్టీ నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి అరెస్టు చేయడానికి వెళ్లిన పోలీసులతో ప్రవర్తించిన తీరు 'అపరిచితుడు'ని మించిపోయింది. కాసేపు బెదిరించి.. కాసేపు బతిమాలి... కాసేపు హెచ్చరించి.. తనను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసుల్ని పోసాని ముప్పుతిప్పలు పెట్టారు. బుధవారం రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్‌లోని నివాసంలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి గురువారం ఉదయం 11.30 గంటలకు ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చే వరకూ ఆయన అనేక డ్రామాలాడారు. తొలుత పోలీసుల్ని బెదిరించి, హెచ్చరించి, భయపెట్టి తనను వదిలేసేలా చేయాలనుకున్న పోసాని.. అది సాధ్యం కాదని అర్థమవటంతో బతిమలాడటం మొదలుపెట్టారు. ఆయన వ్యాఖ్యలు, విచిత్ర ప్రవర్తనను పోలీసులు సైతం భరించలేకపోయారు. వాస్తవంగా పోసానిని హైదరాబాద్ నుంచి కర్నూలు మీదుగా ఓబులవారిపల్లెకు తీసుకురావాల్సి ఉండగా.. దారి మళ్లించి విజయవాడ మీదుగా తీసుకొచ్చారు. హైదరాబాద్‌లోని మై హోమ్ భూజా అపార్ట్‌మెంట్‌లో పోసానిని అరెస్టు చేయటానికి బుధవారం రాత్రి పోలీసులు వెళ్లగా.. 'అసలు మీరు పోలీసులేనా? మీరెవరు? మా ఇంటికే వస్తారా? నన్ను అరెస్టు చేయటానికి ఈ సమయంలోనా వచ్చేది? నోటీసిచ్చి వెళ్లండి. వీలు చూసుకుని వస్తా.. నాకు అనారోగ్యం. చికిత్స తీసుకోవాలి' అంటూ రచ్చరచ్చ చేశారు. అరెస్టు తప్పదని అర్థమయ్యాక పోలీసుల్ని తన ఇంట్లోని ఓ గదిలోకి తీసుకెళ్లి.. 'ఇప్పటికి నన్ను వదిలేయండి. ఆ తర్వాత మీతో మాట్లాడతా' అంటూ బతిమలాడుకున్నారు. అరెస్టు చేసి ఓబులవారిపల్లెకు తరలించడానికి వాహనం ఎక్కించిన తర్వాత పోసాని మళ్లీ బెదిరింపులు ఆరంభించారు. 'కర్నూలులో మా పార్టీ (వైకాపా) వారు ఎక్కడికక్కడే ఉన్నారు. వారిని దాటుకుని నన్ను తీసుకుపోలేరు' అంటూ పోలీసుల్ని హెచ్చరించారు. పోలీసులు ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు కర్నూలు మీదుగా కాకుండా విజయవాడ మీదుగా ఆయన్ను ఓబులవారిపల్లెకు తీసుకొచ్చారు.

**14 గంటల ప్రయాణం..** ప్రయాణ దూరం పెరగటం, దారి పొడవునా పోసాని తన వ్యాఖ్యలు, చేష్టలతో ఇబ్బందులు పెట్టటంతో పోలీసులు పలుచోట్ల వాహనాన్ని ఆపాల్సి వచ్చింది. భద్రతాదృష్ట్యా మార్గమధ్యలో ఆయన్ను మరో వాహనంలోకి మార్చారు. హైదరాబాద్ నుంచి కర్నూలు మీదుగా ఓబులవారిపల్లెకు ప్రయాణ సమయం 6-8 గంటలే. కానీ విజయవాడ మీదుగా తీసుకురావటం, దారి పొడవునా పోసాని ఇబ్బందులు పెట్టటంతో ప్రయాణానికే దాదాపు 14 గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా పోలీసులపైనా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది.

**పోసాని అరెస్ట్‌ను ఖండించిన జగన్**

వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఖండించారు. పోసాని భార్య కుసుమలతతో ఆయన గురువారం ఫోన్‌లో మాట్లాడారు. 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోంది. ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైకాపా అండగా ఉంటుంది. పార్టీ తరఫున న్యాయపరంగా సాయమందిస్తాం' అని తెలిపారు.

# అవును రాజా.. చెప్పుడు మాటలు విన్నా

**(మొదటిపేజి తరువాయి)** తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్ పోస్టు కోసమే నాటి ప్రతిపక్ష నేతలపై అనుచితంగా మాట్లాడారా? మీ వ్యాఖ్యలకు ప్రతిఫలంగానే పదవి వచ్చిందా అని ప్రశ్నించగా మౌనం వహించారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్‌కు సమర్పించారు. జనసేన నేత జోగినేని మణి ఇచ్చిన ఫిర్యాదుపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసులో బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని నివాసంలో పోసాని కృష్ణమురళిని పోలీసుల అరెస్టు చేశారు. గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో ఆయన్ను ఓబులవారిపల్లె తీసుకొ చ్చారు. వైద్యపరీక్షలు చేయించి, ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని నివేదిక వచ్చిన తర్వాత విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఎస్పీ వి.విద్యా సాగర్‌నాయుడు వచ్చి ప్రశ్నించారు. రాత్రి 9 గంటల వరకూ విచారణ సాగింది. ఎన్ని ప్రశ్నలు వేసినా పోసాని అడ్డది డ్డంగా, దాటవేత రీతిలో సమాధానాలిచ్చినట్లు తెలిసింది.

**నన్ను అరెస్టు చేశారు.. రాజా!..** ఓబులవారిపల్లె స్టేషన్ వద్ద పోలీసు వాహనం దిగుతున్న సమయంలో పోసాని అక్కడున్న మీడియా ప్రతినిధుల్ని చూస్తూ.. 'నన్ను అరెస్టు చేశారు రాజా' అంటూ చేతులు జోడించి నమస్కరిస్తూ లోపలికి వెళ్లారు. వైకాపా నేత, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వైకాపా కార్యకర్తలు, అనుచరులతో కలిసి పోలీసుస్టేషన్ వద్దకు వచ్చి.. పోసానిని చూసేందుకు అనుమతించాలంటూ పట్టుబట్టారు. పోలీసులు హెచ్చరించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. వైకాపా హయాంలో అదనపు అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి పోసాని తరఫున వాదనలు వినిపించేందుకు రైల్వేకోడూరు కోర్టుకు వచ్చారు.

**ఇదీ కేసు..** కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ పోసాని కృష్ణమురళిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం కొర్లకుంటకు చెందిన జనసేన నాయకుడు జోగినేని మణి ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వ్యవస్థీకృత నేరానికి పాల్పడడం వంటి అభియోగాలపై బీఎన్ఎస్‌లోని 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కేసు పెట్టారు. 'పోసాని కృష్ణమురళి.. ఒక కులాన్ని అవహేళన చేయడంతోపాటు, సినీ పరిశ్రమను ఒకే కులానికి ఆపాదించేలా వ్యవహరించారు. అవార్డు కమిటీలో అంతా ఒకే కులానికి చెందినవారు ఉండటంతో 2015లో తనకు వచ్చిన నంది అవార్డును తిరస్కరించానన్నారు. జీవో పరిశీలించగా.. అది అవాస్తవమని తేలింది. కులాలు, సినీ హీరోల అభిమానుల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. చర్చల్లోనూ పాల్గొన్నారు' అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి-జోగినేని మణి**

మేం దేవుడిలా భావించే పవన్ కల్యాణ్‌పై అత్యంత అభ్యంతరకర భాషలో పోసాని చేసిన వ్యాఖ్యలు మమ్మల్నెంతో బాధపెట్టాయి. పవన్ కల్యాణ్ తల్లి, భార్యలపైనా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అలాంటి వారికి సభ్య సమాజంలో చోటు లేదు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వైకాపా హయాంలో పోసానిపై ఫిర్యాదు చేస్తే కొన్నిసార్లు అసలు తీసుకోనేలేదు. ఫిర్యాదు తీసుకున్నా చర్యల్లేవు. అందుకే ఈ నెల 24న మరోసారి ఫిర్యాదు చేశాను. ఎంత అసభ్యంగా మాట్లాడారో వీడియో ఆధారాలు అందజేశాను. రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై మరో కేసు తాజాగా నమోదైంది.

**ఆ వ్యాఖ్యలు లైంగిక వేధింపులే...** పోసాని జుగుప్సాకర వ్యాఖ్యలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐపీసీ, ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. మహిళలపై ఆయన చేసిన వ్యాఖ్యలు లైంగిక వేధింపుల కిందకే వస్తాయి.

**పోసానిపై పెట్టిన కేసుల్లో కొన్ని ప్రధాన సెక్షన్లు...**

బీఎన్ఎస్ 111 (1): వ్యవస్థీకృత నేరం. ముఠాగా ఏర్పడి సామాజిక మాధ్యమాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలతో ఆర్థిక లబ్ధి పొందటం.

196 (1): కులం, మతం, వర్గం, ప్రాంతాల ప్రాతిపదికన వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం.

79: మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచాలనే ఉద్దేశంతో వ్యాఖ్యలు, సంజ్ఞలు చేయటం.

192: అల్లర్లు జరగాలనే ఉద్దేశంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం.

ఐపీసీలోని 354 ఏ1 (4): మహిళల్ని లైంగికంగా వేధించేలా వ్యాఖ్యలు చేయటం.

505 (1)(సీ) ఒక కులం మరో కులంపై నేరానికి పాల్పడేలా అక్రమంగా ప్రేరేపించటం.

# పిఫోర్ సర్వేను త్వరగా పూర్తి చేయండి

**ఎంపీడీవో..ఎం.రాణెమ్మ**

**సి.బెళగల్ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామ సచివాలయ పరిధిలోని గుండ్రేవుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆధార్ క్యాంపు జరుగుతున్న



నేపథ్యంలో మండల అభివృద్ధి అధికారి ఎం.రాణేమ్మ తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరుగుతున్న పిఫోర్ సర్వేను మండల ఏఎస్ఓ ఆదినారాయణ మరియు మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ ఇరువురు పిఫోర్ సర్వేను పరిశీలించారు.మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ సర్వేను పరిశీలిస్తున్నామని, సర్వే సమయంలో సచివాలయ ఉద్యోగులు గృహాలకు వెళ్లి సర్వే చేయాలని సర్వే చేసే సమయంలో లబ్ధిదారుల వివరాలు గృహం యొక్క స్థితిని, లబ్ధిదారునికి గ్యాస్ ఉందా లేదా, మంచినీటి సదుపాయం, టెలివిజన్, కంప్యూటర్, ఫ్రిడ్జ్, తదితర విషయాలను గృహం యొక్క యజమానులను అడిగి తెలుసుకొని ఖచ్చితమైన సర్వేను చేయాలని తెలియజేశారు. ఈ పిఫోర్ సర్వేను త్వరగా పూర్తిచేయాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వరమ్మ, మహిళా పోలీస్ భారతి, డిజిటల్ అసిస్టెంట్ సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

### కిర్లంపూడి లో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని

# సందర్శించిన తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో





ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో సమిష్టిగా ముందుకెళుతూ ఎన్నికల జరుగుతున్న కిర్లంపూడి మండల కేంద్రాలను జనసేన తెలుగుదేశం నాయకులు తో కలిసి సందర్శించి పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు. అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని కోరారు. అలాగే ఈ సందర్భంగా ఫిజికల్లీ ఛాలెంజెడ్ పర్సన్స్ ని తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ రాక నేపథ్యంలో ఏర్పాట్లలను పరిశీలిస్తున్న

# ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్

**మంత్రాలయం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** రాఘవేంద్ర స్వామి దర్శనం నిమిత్తం పర్యటన సందర్భంగా విద్య %ఐ%ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ 01/03/25






న మంత్రాలయంకు వస్తున్న నేపథ్యంలోని టౌన్ లోని ఏర్పా ట్లను (హెలిపాడ్ గ్రౌండ్ ను,గెస్ట్ హౌస్ ను మరియు ఆలయ ప్రాంగణాన్ని) సబ్ కలెక్టర్ భరద్వాజ్ , మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి , సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజులు పరిశీలించారు. అనంతరం ఇంచార్జ్ అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలికాప్టర్ దిగే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై సబ్ కలెక్టర్ మరియు ఇంచార్జ్ చర్చించారు. మినిస్టర్ వస్తున్నా నేపథ్యం ఆ ప్రాంగణంలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్.రామకృష్ణరెడ్డి , నవ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి , మరియు మంత్రాలయం టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్ అధికారులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం దాతల సాయంతో 10,100

**ఈతకోటలోని సతీష్ తాతయ్య మార్గన సత్యనారాయణకు అందజేసిన గంద్రోతు దుర్గాదేవి**

**రావులపాలెం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** ఫోన్ స్టేటస్ ద్వారా దాతల సాయంతో సమకూర్చిన డబ్బులను సతీష్ వైద్యం కోసం గంద్రోతు దుర్గాదేవి మనం టీమ్ తో కలిసి



దాతల సహాయాన్ని అందజే శారు. రాజమహేంద్ర వరంలోని సంజీవయ్య నగర్ కు చెందిన యువకుడు వేలుగట్ల మోహన్ నాగ సతీష్ ఇటీవల రాజానగరం సమీపంలో యాక్సిడెంట్కి గురికావడంతో త్రీవ్రంగా గాయలై అతను రాజమహేంద్రవరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక స్తోమత లేని సతీష్ కుటుంబం సభ్యులు చికిత్స కోసం దాతల సాయన్ని కోరడంతో రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన మనం టీమ్. జనసేన వీర మహిళా.సమాజ సేవకురాలు.గంద్రోతు దుర్గాదేవి ఫోన్ స్టేటస్ ద్వారా దాతల సహాయంతో సమకూర్చిన 10,100 రూపాయలను మహాశివరాత్రి రోజున బుధవారం నాడు ఈతకోట గ్రామంలోని సతీష్ తాతయ్య మార్గన సత్యనారాయణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టేకి రామకృష్ణ. మానే సురేష్ పాల్గొన్నారు.

# గవిసిద్దేశ్వరస్వామికి హారతిరిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**లింగాలబండ పశుపతినాథ స్వామికి పూజలు చేయిస్తున్న దృశ్యం ...శివ పూజల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు**

**రాయదుర్గం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప శివరాత్రి అమావాస్య సందర్భంగా శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని శివుడికి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయసలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి రాయదుర్గం మండలం చదం గ్రామ సమీపంలో లింగాల బండపై వెలసిన పశుపతినాథస్వామి, డి. హిరేహాళ్ మండలం హెచ్ సిద్దాపురం, హెచ్. ఎస్. తాండ గ్రామాల సమీపంలో వెలసిన గవిసిద్దేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. గవిసిద్దేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు కుంకు మార్చన చేయించి వాల్మీకి సంఘం అధ్యక్షులచే కాశీ నుండి తెచ్చిన జలంతో స్వామివారి లింగంను శుభ్రం చేయించి పాలాభిషేకం చేయించి హారతి ఇప్పించారు. అనంతరం లింగాల బండ శివాలయానికి చేరుకుని పశుపతినాథ స్వామివారికి ప్రత్యేక పూజలు



చేయించి స్వామి వారి దివ్యాశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవదర్శనం మనశ్శాంతి, ప్రశాంతత కలుగజేస్తుందని ఆధ్యాత్మిక చింతనతో మనిషిలోని క్రోధాన్ని దహించవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో కలిసి గవిసిద్దేశ్వరస్వామి ఆలయంలో భక్తుల అన్నసంతర్పణకు రూ.



2,100లు విరాళం అందజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

# రైతు బాగుంటే దేశం బాగుంటుంది

**ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**మహానంది ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** రైతు బాగుంటనే దేశం బాగుంటుందని రైతు సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖామంత్రి



ఫరూక్ అన్నారు.మహాశివరాత్రి బ్రహ్మో త్సవ పురస్కరించుకొని మహానందిలో గురువారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు హెూరాహెూరీగా సాగాయి. ఆయన ఈ పోటీలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఎడ్ల యజమానులను ప్రోత్సహించేందుకే రాష్ట్రస్థాయి రైతు సంబరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా, రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ సంప్రదాయాలను, రైతుల అభివృద్ధిని, పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి , మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని , కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి , అడ్వకేట్ మిట్నాల రాజేశ్వర్ రెడ్డి , కొట్టాల రాజేష్ , నరాల మౌళీశ్వర రెడ్డి, సుదర్శన రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు, రైతులు పాల్గొని ఉత్సాహంగా ఎద్దుల పందాలను తిలకించారు.

### జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకతాయిలు...

# తాగునీటి కుళాయిలు బేసిన్లు ధ్వంసం

**కొడవలూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని యల్లాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని ఆకతాయిలు సుమారు రెండు లక్షల యాభైవేలు





విలువచేసే బాత్రూం కుళాయిలు ,వాష్ బేషిన్లు , త్రాగునీటి కుళాయిలు ధ్వంసం చేసారు .పాఠశాలలో జరిగిన ధ్వసం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు వంశీధర్ రెడ్డి టిడిపి నాయకులతో కలసి పాఠశాలలో బాత్రూంలు త్రాగునీటి కులయాలను సందర్శించి ,విషయాన్నీ కొడవలూరు ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరి రెడ్డి కి తెలపడంతో అతిత్వరగా మరమత్తులు చేయిస్తామని తెలిపారు.పిఈటి మాస్టర్ మాట్లాడుతూ పాఠశాలలో గత సంవత్సర క్రితం ఇలా ముప్పై వేల పరికరాలను ధ్వంసం చేయడం జరిగితే ,అప్పుడు పోలీసులకు ఫిర్యాదుకూడా చేశామని అప్పుడే పోలీసులు చెర్యలు తీసుకుని ఉంటె ఈ ధ్వంసం జరిగుండేది కాదని ఇకనైనా చెర్యలు తీసుకుని మరలా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు . వారివెంట టిడిపి నాయకులు వంశీధర్ రెడ్డి ,యస్ డి రియాజ్ , రామిరెడ్డి , రాఘవేంద్ర ,సురేంద్ర తదితరులు ఉన్నారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఫిబ్రవరి సూర్య న్యూస్ 27** పట్టణంలో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఐ శ్రీరామ్ వారి కూతురు శాన్వి పుట్టినరోజు సందర్భంగా తరిమెల



భాగ్యలక్ష్మి .సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రికులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేత లోకేష్ 16వ కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు. సమాజ సేవకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు జయ ప్రకాష్ మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146. 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సురేష్,జయ ప్రకాష్, నాగరాజు, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా...

# మహాశివరాత్రి ఉత్సవాలు

**కౌతాళం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ శ్రీ పులిగట్టు ఆంజనేయస్వామి జాతర ఉత్సవం అంగరంగ వైభవంగా



జరిగింది ముఖ్యంగా మహాశివరాత్రి నాడు ఎరిగేరి గ్రామంలో శ్రీ పులిగట్టు ఆంజనేయస్వామి ఊరేగింపు జరుగును మూడురోజులుగా ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. మూడు రోజులు పండగ ,మహాశివరాత్రి జాగరణ రోజు సాయంత్రం స్వామివారి వెండి స్తూపం ఆంజనేయ స్వామి విగ్రహం పల్లకిని ఊరిలో అంగరంగ వైభవంగా భక్తులు డోలులతో బ్యాండ్ మేళాలతో స్వామివారి ఊరేగింపు జరిగింది. చుట్టుపక్కల ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులందరూ ముడుపులు మరియు పూలమాలలతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.ఊరేగింపు తరువాత రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమంలో భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం గుగ్గులు బెల్లం పాలు స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. అక్కడ భక్తులు ఉపవాసం ఉన్నవారు నైవేద్యం స్వీకరిస్తారు. ఈ యొక్క కార్యక్రమం శ్రీరామ్ సేవా సమితి కమిటీ సూర్యనారాయణ రెడ్డి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరిగింది.

# కమనీయం.. మహానందీశ్వరుడి కళ్యాణం







**మహానంది ఫిబ్రవరి 27సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వరుడు దంపతులకు కళ్యాణోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కళ్యాణోత్సవం ప్రారంభమైంది. వేదమంత్రోత్సవాలనుతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించు కున్నాయి. లక్షలాదిమంది భక్తజనం మధ్య నూతన వధూవరులైన మహానంది తీసుకొని దంపతులు ముత్యాల తలంబ్రాలతో మురిసిపోయారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణం దాతలు ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, పండిత, అర్చక బృందం ముందుగా నూతన వధూవరులకు అలంకారణమండపం నుంచి తీసుకొని వచ్చి రాజగోపురం ముందు ఎదుర్కోళ్ల ఉత్సవం చేపట్టారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద గణపతి పూజ, పుణ్యహవచన, మాంగళ్య ధారణ పూజలు చేపట్టారు. వరుడు మహానందిశ్వ రుని తరుపున గుండుపాపల, గుండం పాడుకు చెందిన పెళ్ళి పెద్దలు నిశ్చితార్థం జరిపి ఆలయం నుండి వస్త్ర,పుష్ప,ఫల, తాంబూల, సహితముగా,ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి, దంపతులతో పాటు కళ్యాణ దాతలైన వెంకయ్య చౌదరి జయలక్ష్మి దంపతులు, డిల్లీ మాధవ రెడ్డి,స్వరూప దంపతులు, ఆర్డీవో దంపతులు వేద,వాద్య ఘోషలతో భక్తుల శివపంచాక్షరీ హెూరులో ఎదురు కోళ్ళు జరుపుకుని కళ్యాణ మంటపం చేరుకుని గణపతి పూజ పుణ్యాహవాచనం, పీఠార్చన, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, కన్యాదానం చేశారు. శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ మహెూత్సవం తెల్లవారుజామున 3.30నుండి 6.30 వరకు మూడు గంటల పాటు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు ఓంకారం వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పుష్ప పల్లకి సేవ :-** కళ్యాణోత్సవం అందరం మహానంది ఈశ్వరుని దంపతులకు గురువారం రాత్రి పుష్ప పల్లకిలో విహరించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల రవిశంకర్ అవధాని రుత్వికులు స్వామి వారి దంపతులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా తయారు చేయించిన పుష్పల్లకిలో కొలువు చేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.

సూర్య
శుక్రవారం 28 ఫిబ్రవరి, 2025

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలం లోని 74 ఉడేగోళం గ్రామంలోని మధ్యనేశ్వర స్వామి, పట్టణ పరిధిలోని నీలకంటేశ్వర స్వామి ఆలయాలను ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గురువారం సందర్శించుకున్నారు. ఈ సందర్బంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పండితులచే స్వామివారి దివ్యాశీసులు పొందారు. నీలకంటేశ్వర స్వామి దేవాలయములో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొని ఆశీసులు అందుకున్నారు. స్థానిక టీడీపీ నేతలు, ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.



# సినీ నటుడు పోసాని అరెస్ట్ సభబే

**జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్**

**గోరంట్ల ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** గత ప్రభుత్వం లో సినీ నటుడు వైఎస్ఆర్సిపి నాయకుడు పోసాని కృష్ణ మురళి అనే వ్యక్తి గత వైసిపి ప్రభుత్వం హయాంలో మీడియా ముందు ఇష్టానూసారంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఆయన భార్య పిల్లలపై అలాగే చంద్రబాబు నాయుడు, లోకేష్ ల పై సభ్యసమాజం తల దించుకునేల నీచమైన భాషతో అనేకమర్లు మాట్లాడాడు కాబట్టే సుమారు ఆరు చోట్ల అతనిపై కేసులు నమోదు అయ్యి నిన్నటి రోజున అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ అరెస్ట్ సబబే ఎందుకంటే రాజకీయాల్లో పాలసీలు పై విమర్శ ప్రతి విమర్శలు ఉండాలి కానీ గత ప్రభుత్వం లో కొందరు భూతులు మాట్లాడి ఇప్పుడు జైలు పాలు అవుతున్నారు. ఏ రాజకీయ నాయకుడైనా రాజకీయపరంగా మాత్రమే మాట్లాడాలని వ్యక్తిగత విషయాలపై మాట్లాడితే ఇలాంటి అరెస్టులు తప్పవని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ ప్రకటన లో తెలిపారు.



## కొచ్చెరువు గ్రామంలో

# ముగిసిన ఎద్దుల పోటీలు

**గెలుపు పొందిన అభ్యర్థులకు నగదు బహుమతులు పంపిణీ**

**డోన్ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** శివరాత్రి పండుగ సందర్భంగా కొచ్చెరువు గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పోటీలలో ఆ గ్రామానికి చెందిన ఏల్ల నాగన్న కు చెందిన ఎద్దులు మొదటి స్థానంలో నిలిచి పదివేల బహుమతిని,రెండో బహుమతిగా చిక్కుడు నారాయణ కు చెందిన ఎద్దులు గెలుపొంది ఐదువేల బహుమతిని, మూడో బహుమతిగా మాదిగ కారెన్న కు చెందిన ఎద్దులు గెలుపొంది మూడు వేల రూపాయలను గెలుపొందినట్లు తెలియజేశారు.అలాగే మొదటి బహుమతికి దాతగా కొత్తూరు గ్రామానికి చెందిన పెద్దనాయక్, రెండో, మూడో బహుమతులకు దాతలుగా ఇచ్చినట్లు ఎద్దుల పోటీల నిర్వాహకులు తెలిపారు.సందర్భంగా నిర్వాహకులు మహాశివరాత్రి సందర్భంగా మాకు చెరువు గ్రామానికి చెందిన పెద్దలకు ఎద్దుల పోటీలను నిర్వహించగా ఏడు జతల ఎద్దులు పోటీలలో పాల్గొనగా మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది..ఈ పోటీలు కోట్ల కుటుంబం ఆశీస్సులతో జరిపినట్లు తెలిపారు.



# ఇళ్లను క్రమబద్ధీకరించుకోండి

**రాయదుర్గం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** అనుమతులు లేకుండా అభ్యంతరం లేని స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న పేదలు వా టిని క్రమబద్ధీకరించుకోవచ్చునని గుమ్మఘట్ట తహశీల్దార్ ఎస్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఇటీవ లే జీవో నెంబర్ 30ని విడుదల చేసిందన్నారు. 2019 ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారందరికీ క్రమబద్ధీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. 150 చద రపు గజాలలో ఇల్లు నిర్మించుకుని వుంటే ఉచితంగానే క్రమ బద్ధీకరిస్తామని, 151 నుంచి 300 చదరపు గజాలు వుంటే స్థలం విలువలో 15 శాతం, 301 నుంచి 450 చదరపు గజాలు వుంటే స్థలం విలువలో వందశాతం చెల్లిస్తే క్రమబద్ధీకరి స్తామని తెలిపారు. రెండేళ్లు పూర్తయితే ఇళ్లపై యజమాని హక్కులు వస్తాయని పేర్కొన్నారు.

## చెరువు అలుగు పైనుండి...

# జారీ పడి జంపన్న మృతి

**మహబూబాబాద్ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన కత్తి జంపయ్య (48) ప్రమాదవశాత్తు బుధవారం మృతి చెందినట్లు గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ భూక్యా రవికుమార్ గురువారం తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బయ్యారం మండల వైన్ షాపుల సిండికేట్ వ్యవహారంలో సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తూ వైన్ షాపుల ఆర్థిక లావాదేవీలు చూసేవారు.గార్ల మండల పరిధిలోని సీతంపేట చెరువు వద్ద బుధవారం రాత్రి మృతుడు తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఆహ్లాదకరమైన వాతావరణం వీక్షించేందుకు, చెరువు అలుగు కట్టడంపైకి వెళ్లి కూర్చొని సీతలపానియలు సేవించి తిరుగు ప్రయాణ సమయంలో అలుగు సిమెంట్ కట్టడంపై 13 ఫీట్ల ఎత్తు నుండి తుల్లి అలుగు కింద జారీ పడటంతో కత్తి జంపన్న తలకు బలమైన గాయామైనట్లు గమనించిన ముగ్గురు వ్యక్తులు హుటాహుటిన ఆటోలో ఆసుపత్రికి తీసుకెళుతూ,అత్యవసర వైద్యం కోసం108 వాహనానికి ఫోన్ చేసి ఆ వాహనంలో మహబూబాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో జంపన్న మృతి చెందినట్లు వారు తెలిపారు.మృతుడి బంధువుల పిర్యాదు మేరకు గార్ల ఎస్ఐ ఎస్ కే రియాజ్ పాషా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన...

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట ఫిబ్రవరి 27సూర్య న్యూస్** ప్రజాస్వామ్యంలో ఓటు విలువైన హక్కు అనిప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి అని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో 13, 14, 15 బూతులలో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్డీఏ శ్రేణులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల జరుగుతున్న మండల కేంద్రాలను సందర్శన లో భాగంగా జగ్గంపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సరళి పై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని ఓటింగ్ శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు, ఇచ్చారు. ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ ఎన్నికల సంఘం వారికి పోలీసులకు సహకరించాలని శ్రేణులకు సూచనలు చేశారు. పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నెహ్రూ, నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు,ముసిరెడ్డి నాగేశ్వరరావు, పీలా మహేష్ మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలంలోని కొరపాడు గ్రామం గురుకుల పాఠశాల నందు జిల్లా అందత్వ నివారణ సంస్థ నుంచి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం డాక్టర్ డి ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లలకు కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు . అదేవిధంగా ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపించడం జరుగుతుందని తెలియజేశారు .రెండు నెలల కిందట గురుకుల పాఠశాల నందు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారిని గుర్తించి గురువారం కొర్రపాడు వైద్యాధికారి డాక్టర్ ఇంద్ర ప్రియదర్శిని ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలకు మొత్తం 30 మందికి అద్దాలు అందజేశారని ఇచ్చిన అద్దాలను ఎలా ఉపయోగించుకోవాలో వాటిని భద్రపరుచుకోవాలో తెలియజేశారు భోజనానికి ముందు మల్లవిసర్జన తరువాత చేతులను సబ్బుతో బాగా కడగాలని రక్త హీనత తలెత్తుకోకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ .మోహన్ బాబు సిహెచ్ఓ, ఎం పర్వీన్ ఆరోగ్య విద్య భోదకురాలు, పి. ప్రసాద్ ఆప్తాలామిక్ ఆఫీసర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సి.విజయలక్ష్మి, సూపర్వైజర్ బి. శ్రీదేవి శాస్త్రి , ఏఎన్ఎం రామలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ ధనుంజయ,మరియు పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు తిరుపాలమ్మా, హరిత పాల్గొన్నారు.



# డ్రైనేజీ ,సిసి రోడ్లు ఏర్పాటు చేయండి

**దేవనకొండ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక బుడగ జంగాల కాలనీ నందు డ్రైనేజీ సిసి రోడ్లు ఏర్పాటు చేయండి అని జనసేన నాయకులు ఉచ్చిరప్ప, బూసల రామంజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచుకు, మరియు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ బుడగ జంగాల కాలనీ నందు గత 30 సంవత్సరాల నుండి డ్రైనేజీ కాలువ లేక సిసి రోడ్లు లేక కాలనీవాసులు దుర్భరమైన పరిస్థితిని అనుభవిస్తున్నారని దోమలు, దుర్గంధంతో అనారోగ్యాల పాలవుతున్నారని సిసి రోడ్లు లేక వర్షాకాలములో బుదదమయంగా మారుతుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాల కాలనీవాసులు బాబు ,వీరేష్,పరశురాం ,మహేష్ ,పెద్దఎల్లయ్య ,బసవరాజు,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



## బాబుకు స్వర్ణాంధ్ర 2047, జగన్‌కు

# ప్రతిపక్ష హెూదా పిచ్చి

**ప్రత్యేకహెూదా పై మాట్లాడమే లేదు:ఏపిసిసి ప్రతినిధి తులసిరెడ్డి**

**వేంపల్లె ఫిబ్రవరి 27సూర్య న్యూస్:**ఏపి సిఎం చంద్రబాబుకు స్వర్ణాంధ్ర 2047 పిచ్చి ఉంటే, మాజీ సిఎం జగన్ కు ప్రతిపక్ష హెూదాపై పిచ్చి ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహెూదా సంజీవిని లాంటిదని, దీనిపై ఇద్దరు మాట్లాడక పోవడం గమనార్హ మన్నారు. చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 గురించి పదేపదే ప్రస్తావించడం హాస్యా స్పదమన్నారు. అలాగే ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రతిపక్ష నాయకుని హెూదా ఇవ్వాలని జగన్ పదేపదే అడగడం మూర?త్వమన్నారు. ఏపికి ప్రత్యేక హెూదా వస్తే కేంద్ర పన్నుల్లో రాయితీలు వస్తాయని, పెట్టుబడులు పెడతారన్నారు. పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో, విదేశీ ఆర్థిక సంస్థల సహకారంతో అమలయ్యే ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు. బాబు, జగన్ లు ప్రత్యేకహెూదా కోసం పోరాడాలని తులసిరెడ్డి సూచించారు.



# హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి


**గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ వినతిపత్రం**

**వేంపల్లె, ఫిబ్రవరి 27సూర్య న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటిల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ ల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏపి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ని కోరారు. ఈ మేరకు గురువారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకీ విచ్చేసిన ఆయనను గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి నిమ్మకు నీరెత్తినట్లు అధికార పక్షం వ్యవహారిస్తుందని, తమకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. మినిమం టైం స్కేల్ లేదా 2022 ఏడాదిలో ఇచ్చిన జిఓ 110 ని ఇంప్లిమెంట్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి గవర్నర్ కౌన్సిల్లో ప్రవేశ పెడతామని, సాధ్యమైనంత త్వరలో సమస్యకు పరిష్కారాన్ని వెతుకుతామని వైస్ ఛాన్సలర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పాల్గొన్నారు.



# చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతి నివాళులు

**రాయదుర్గం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** : తన పేరు స్వేచ్ఛ తన తండ్రి పేరు స్వాతంత్రం అని చెప్పిన గొప్ప వ్యక్తి చంద్రశేఖర్ ఆజాద్ భారత స్వాతంత్ర్య సమరాన్ని 20 శతాబ్దిలో సాయుధ పోరాట బాట పట్టించిన తొలి తరం విప్లవ యోధుడు చంద్రశేఖర్ ఆజాద్. భారతీయుల హృదయాల్లో 92 సంవత్సరాల తర్వాత కూడా సుస్థిర స్థానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు. భరత మాతను బంధవిముక్తురాలిని చేయడానికి ఆత్మసమర్పణకు సిద్ధమయ్యాడు తప్ప ప్రాణభీతితో బ్రిటిష్ వారి ముందు మోకరిల్లలేదు. చంద్రశేఖర్ ఆజాద్ పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారామ్ ప్రసాద్ తివారి. 1906 జూలై 23న మధ్యప్రదేశ్ అలీరాజ్‌పూర్ జిల్లాలోని భవ్రాపట్టణం, నగర పంచాయతీలో పండిట్ సీతారాం తివారీ, జగ్రాణి దేవి దంపతులకు జన్మించాడు. ప్రాథమిక విద్యను ఝబువా జిల్లాలోని భవ్రా గ్రామంలో, ఉన్నత విద్యను వారణాసిలోని కాశీ విద్యాపీఠంలో అభ్యసించాడు. చదువులో రాణించలేక తన 13వ ఏట ముంబయికి పారిపోయి ఓ మురికివాడలో కూలీగా పనిచేశాడు. 1919లో జరిగిన 'జలియన్‌వాలా బాగ్' దమనకాండ ఆయన్ని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. గాంధీ నేతృత్వంలో ఊపందుకుంటున్న "సహాయ నిరాకరణో ద్యమం"లో తన 15 వ యేటనే చురుగ్గా పాల్గొన్న అజాద్‌ని బ్రిటిష్ వారు నిర్భంధించి కోర్టులో ప్రవేశ పెట్టారు. మేజిస్ట్రేట్ ప్రశ్నకు బదులుగా తన పేరు 'ఆజాద్' (స్వేచ్ఛ), తండ్రి పేరు 'స్వాతంత్రం' అని, తాను నివసించేది జైల్లో అని నిర్భయంగా చెప్పాడు. దీంతో న్యాయమూర్తి ఆయనకు 15 రోజుల జైలు, పదిహేను కొరడా దెబ్బలు శిక్ష విధించారు. అదేవిధంగా సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ 1922లో తాత్కాలికంగా విరమించిన నేపథ్యంలో విప్లవాన్ని మరింత ముమ్మరం చేయాలన్న ఉద్దేశంతో జైలు నుంచి విడుదల అయిన తర్వాత భగత్ సింగ్, రాజ్‌గురు, పండిత రామ్‌ప్రసాద్‌లతో కలిసి పనిచేశాడు అజాద్. వీరి నాయకత్వంలో ఏర్పడిన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌కు ఆయన ముఖ్య వ్యూహకర్తగా పనిచేశారు. సంస్థను పునర్వ్యవస్థీకరించడంలో కీలక పాత్ర పోషించాడు. భగత్‌సింగ్, శివరామ్ రాజ్ గురులతో కలిసి లాలా లజపతి రాయ్‌పై లాఠిఛార్జికి ఆదేశించి ఆయన మరణానికి కారణమైన సూపరింటెండెంట్ జేమ్స్ స్కాట్‌ను పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చే సమయంలో హతమార్చాలని పథకం రచించాడు. కాగా జేమ్స్ స్కాట్ ను గుర్తించడంలో విఫలమై అతడికి బదులుగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ జాన్ శాండర్స్‌ను 17 డిసెంబర్ 1928 న హతమార్చారు. అనంతరం కాకోరి రైలు దోపిడిని లో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వానికి చెందిన 8 వేల రూపాయలను ఒక ప్రత్యేక రైలులో షాజహాన్‌పూర్ నుండి లక్నోకు తరలిస్తుండగా విప్లవకారులు చైన్ లాగి రైలును ఆపి దోచుకుని లక్నోకు పారిపోయారు. ఈ సందర్భంగా వారు జరిపిన కాల్పులలో ప్రమాదవశాత్తు ఒక ప్రయాణికుడు మరణించడంతో దానిని బ్రిటిష్ పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి స్వరణ్ సింగ్, రామ్ ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, దుర్గా భగవతి చంద్ర వోహ్రా, రోషన్ సింగ్, సచీంద్ర బక్షి, చంద్రశేఖర్ ఆజాద్, విష్ణు శరణ్ డబ్లిష్, కేశవ్ చక్రవర్తి, బన్వర్ లాల్, ముకుందా లాల్, సచీంద్ర నాథ్ సన్యాల్, మన్మథ నాథ్ గుప్తాలను నిర్భందించారు. ఆధారాలు లేకపోవడంతో 15 మందిని విడుదల చేశారు. తుది తీర్పు ఏప్రిల్ 6, 1927న వెలువడింది. అయితే చంద్రశేఖర్ ఆజాద్ మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నాడు. అనంతరం 1931 ఫిబ్రవరి 27న ఉదయం చంద్రశేఖర్ ఆజాద్ తన విప్లవ మిత్రుడు సుఖ్‌దేవ్‌ను కలుసుకోవడానికి అలహాబాదు లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందుకున్న పోలీసులు ఆ పార్కును చుట్టుముట్టారు. తనను నిర్భందించడానికి వచ్చిన వారిలో ముగ్గురు పోలీసులను కాల్చి చంపాడు. సుఖ్‌దేవ్ అక్కడ నుంచి తప్పించుకునే వరకు వారితో వీరోచితంగా పోరాడిన అజాద్ తాను తప్పించుకోవడం అసాధ్యమని గుర్తించి తన రివాల్వర్‌తో కణతపై కాల్చుకుని అమరుడయ్యాడు. దేశ విముక్తి అనంతరం ఆ పార్కుకు 'చంద్రశేఖర్ ఆజాద్ పార్కు'గా నామకరణం చేసారు. "చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల తూటాలకు ఈ ఆజాద్ భయపడడు" అంటూ అజాద్ చేసిన నినాదం జాతీయోద్యమ కాలంలో బహుళ ప్రాచుర్యం పొందింది. "విజయమైనా, మరణమైనా తుది తీర్పు వచ్చేవరకు మా పోరాటం కొనసాగుతుంది" అని నిర్భీతిగా పలికిన ధీరుడాయన. "మీ నరాల్లో ఇంకా రక్తం సలసల మరగకపోతే అది సాధారణమైన నీటితో సమానం. మాతృభూమికి సేవ చేయలేని యవ్వనం ఎందుకు" అని యువతరాన్ని ఉద్దేశించి ఆయన సంధించే ప్రశ్న సూటిగా వారి గుండెలను తాకేది. దేశ స్వాతంత్ర్యం కోసం అలవోకగా ప్రాణత్యాగం చేసిన హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ కమాండర్-ఇన్-చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌ని నేడు ఆయన వర్ధంతి సందర్భంగా స్మరించుకుని నివాళు లర్పించడం భారతీయులందరి కర్తవ్యం%ొ%అనీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు తిప్పేస్వామి నర్సింహులు, ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలుక నాయకులు నాగయ్య కుమార్, తేజ శంకర్, సురేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఫిబ్రవరి 27సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురంకి చెందిన మహతి పుట్టినరోజు సందర్భంగా తరిమెల



భాగ్యలక్ష్మి సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది అభాగ్యలకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు జయశంకర్ మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు శంకర్ మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146 .9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమారు,జయ ప్రకాష్, నాగరాజు,జయశంకర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదపుటంచుల్లో పడవ ప్రయాణం...

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

**నోరు మెదపని ప్రభుత్వ అధికారులు..?**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** కృష్ణా నదిలో భద్రత లేని పడవ ప్రయాణాలతో ప్రజల్లో భయాందోళనలు చెందుతున్నారు. జగ్గయ్యపేట మండలం, నదీ



పరివాహ ప్రాంతం మైన ముక్త్యేశ్వరపురం , గ్రామంలో కృష్ణా నదిపై పడవ ప్రయాణానికి. అనుమతులు లేకుండానే. ప్రయాణికులను తరలించడం జరుగుతుంది. ముక్త్యేశ్వరపురం నుండి కృష్ణా నదిపై నిత్యం పడవలో గుంటూరు జిల్లాలోని మాదిపాడు ప్రయాణించవలసి ఉంటుంది పడవలో ప్రయాణించేటప్పుడు, భద్రత లైఫ్ జాకెట్స్ ధరించేలా , జాగ్రత్తలు తీసుకోకుండా పడవ నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పడవలో ప్రయాణించేటప్పుడు , ఇద్దరు గజగతగాళ్ళు ఉండాలన్న జాగ్రత్త , నిబంధనలను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రజలు పడవ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పడవనిర్వాకులు ప్రయాణికుల దగ్గర నుండి, అధిక చార్జీలు వసూలు చేస్తున్నారన్న విషయం బహిరంగ రహస్యమే. ప్రయాణికులకు ప్రయాణించేటప్పుడు నిబంధనలకు విరుద్ధంగా , ద్విచక్ర వాహనాలనూ అనుమతిస్తూ. సొమ్ము చేసుకుంటున్నారు కృష్ణా నదిపై ప్రయాణించేటప్పుడు , పడవనిర్వాహకులు అనుమతులు తీసుకోకుండా , వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు .గతంలో పడవ నడపాలంటే దానితో సంబంధించిన పూర్తి అనుమతులు తీసుకున్నకే. అధికారులు అనుమతించేవారు, ఇప్పుడు అలాంటిదేమీ లేదు అనుమతులు వచ్చేసరికి ఆలస్యం అవుతుందని, డబ్బే ప్రధానంగా దాటివేసే ధోరణి అవలంబిస్తున్నారని. సమీప గ్రామాల ప్రజలు. ఆరోపిస్తున్నారు .అధికారులకు కాసుల కుమ్మరిస్తున్నారని అని. ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి. పడవ యజమానులు తన స్వార్థం కోసం భద్రత లేకుండా పడవ నడుపుతున్న వైనం ఆప్రాంత ప్రజలకు దడ పుట్టిస్తోంది. కృష్ణా ఆవలి తీరంలో ఉన్న గ్రామాలకు త్వరగా చేరుకోవాలన్న ఆతురతను ఆసరాగా చేసుకుని పడవ యజమానులు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నట్లు సమాచారం. అధికారులు కూడా సరిఅయిన శ్రద్ధ చూపట్లేదనిఆరోపణలువినవస్తున్నాయి. పడవలో ప్రయాణించే వారికి భద్రత నిమిత్తం సేఫ్టీ జాకెట్స్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత పడవ యాజమాన్యనిదే అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్న పడవ యాజమాన్యం పై చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. గతంలో పర్మిషన్ లేకుండా పడవలు నడపటం వలన ఎన్నో ప్రాణాలు నీటిలో కలిసిపోయిన సంఘటనలు ఉన్నాయి. అనుమతులు లేకుండా పడవలు తిప్పటం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ఒక్క రూపాయి అయినా ప్రభుత్వం నుండి ఇన్సూరెన్స్ వస్తుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు అనుమతులు లేకుండా నాటు పడవలు నడుపుతుంటే వారిపై కేసులు ఎందుకు నమోదు చేయటం లేదు? నాటు పడవకు కావాల్సిన ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ఎటువంటి లైసెన్స్ పత్రాలు లేకుండా లాభమే ధ్యేయంగా నాటు పడవలు నడుస్తున్నాయి. అధికారులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు మేము ఆపేది లేదంటూ రామన్నపేట,తాడువాయి గ్రామాల పడవ యాజమాన్యంనిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు. దీనిపై జిల్లా మండలాధికారులు తక్షణమే చొరవ తీసుకుని, వీరిని అరికట్టకపోతే అనేక ప్రాణాలు కృష్ణా నదిలో కలిసిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే ఎటువంటి ప్రాణాపాయము జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు కోరుకుంటున్నారు.

### గోదావరి లో మునిగి చనిపోయిన యువకుల కుటుంబాలను

# పరామర్శించిన అచ్చిబాబు

**తాళ్ళపూడి ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** తాడిపూడి లో నిన్నటి నుండి విషాద ఛాయలు అలుముకున్నాయి అని ఊరు ఊరంతా దుఃఖ సంద్రంలో మునిగిపోయింది అంటు



మహాశివ రాత్రి సందర్భంగా గోదావరి నదిలో స్నానాలు చెయ్య టానికి వెళ్లిన యువకులు ప్రమాద శాత్తు గోదావరిలో మునిగిపోయి చనిపోవటం వల్లన నియోజకవర్గ ప్రజలను తీవ్రమైన దిగ్బ్రందానికి గురిచేసింది అంటు ఈ విషయం తెలుసుకున్న కొవ్వూరు సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు మరణించిన యువకుల కుటంబాలను పరామర్శించి ప్రభుత్వం ద్వారా అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వటం జరిగిందని ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో మాట్లాడి త్వరితగతిన ఆ కుటంబాలకు నష్టపరిహారం అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఆ కుటంబాలకు ధైర్యాన్ని ఇవ్వటం జరిగింది అని అంటు చనిపోయిన యువకులు తిరిగిరారని వారి యొక్క జీవితాలని వెళ్లకట్టాలెమని అని మంచిగా చదువుకుని ఉన్నతమైన స్థాయిలో తల్లి తండ్రులకు పేరు ప్రతిష్టాలు తీసుకుని వస్తారు అని అనుకుంటే వాలేమో అర్ధతారంగా గోదావరి లో ప్రమాదవశాత్తు జారీపడి వారి జీవితాలు ఇలా ముగిసిపోవటం బాధాకరమని పెండ్యాల అచ్చి బాబు మాట్లాడటం జరిగింది.

# అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్

**ఓబులవారి పల్లి పోలీస్ స్టేషన్ లో సుదీర్ఘ విచారణ చేపట్టిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు పరిధిలోని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో బుధవారం హైదరాబాదులోని తన నివాసంలో పోసాని కృష్ణ మురళిని అన్నమయ్య జిల్లా ఎస్పై భక్తవత్సలం ఆధ్వర్యంలో పోలీసుల అరెస్టు సారు అరెస్టు చేసిన పిమ్మట హుటాహుటిన రవాణా మార్గం గుండా అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కు పూర్తి పోలీసు బందోబస్తు మధ్య వైసిపి మాజీ నేత సినీ నటుడు సినీ నటుడు పోసాని కృష్ణమురళినీ తరలించారు వివరాల్లోకెళ్తే గత వైసిపి ప్రభుత్వం హయాంలో పోసాని కృష్ణ మురళి ప్రస్తుత డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబు నాయుడుని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఇరు పార్టీల అభిమానుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశాడని ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసి తన మనోభావాలు దెబ్బతిన్నాయని తను నమ్ముకున్న నాయకున్ని నోటికి



వచ్చినట్టు మాట్లాడి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తల్లి అంజనమ్మ పైన కూడా వ్యాఖ్యలు కృష్ణ మురళి చేయడం బాధాకరంగా ఉండడం చేత రెండు నెలల క్రిందట ఓబులవారిపల్లి జనసేన పార్టీ నాయకుడు జోగినేని మనీ ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది ఫిర్యాదు స్వీకరించిన ఓబులవారిపల్లి పోలీసులు విచారించి ఫిబ్రవరి 26వ తేదీన తన నివాసంలో పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టు చేసిన అనంతరం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్కు తరలించి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ విచారణ చేపట్టారు. విచారణ సుమారు 8 గంటల పాటు కొనసాగడం గమనార్హం. అంతేకాకుండా న్యాయ సలహాల కొరకు రైల్వేకోడూరు కడప ప్రభుత్వ న్యాయవాదుల సలహాల సూచనల మేరకు న్యాయపరమైనటువంటి అంశాలను జోడించి కోర్టుకు హాజరు పరిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గంగమ్మ తిరుణాలలో అపశృతి

**పులివెందుల ఫిబ్రవరి27 సూర్య న్యూస్:** మండలంలోని తుమ్మలపల్లి లో గురువారం గంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా అపశృతి చోటు చేసుకుంది తిరణాలలో



గ్రామోత్సవం సందర్భంగా సిరి బండిని లాగుతున్న సమయంలో ఆటో డ్రైవర్ సుదర్శన్ రెడ్డికి సిరి బండి కింద పడి నడుములు విరిగి తీవ్ర గాయాలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో సుదర్శన్ రెడ్డి మృతి చెందాడు, గత సంవత్సరంలో కూడా తిరుణాల సందర్భంగా ఒక వ్యక్తి మృతి చెందాడు భారీ సంఖ్యలో భక్తులు రావడంతో ఈ సంఘటన జరిగిందని పలువురు తెలిపారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

# వ్యాపారవేత్త రాజనాల చంద్రశేఖర్



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండలం లో ఉన్న రామలమ్మ కాలువ శివాలయంలో కొలువైయున్న శివునికి ముగ్గురాయి వ్యాపారవేత్త ఆర్ సి ఆర్ ట్రాన్స్పోర్ట్ ప్రొప్రైటర్ రాజనాల చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత రాజంపేట గ్రామ ప్రజలు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అపరమ శివుని మనసారా కోరుకుంటున్నట్లు మీడియా వేదిక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఆర్ ప్రొప్రైటర్ రాజనాల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన

# జిల్లా కలెక్టర్ -డీకే బాలాజీ

**కృష్ణా/ బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 27సూర్య న్యూస్ :** ఉమ్మడి కృష్ణ –గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే





బాలాజీ వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిఆర్ఓ కే. చంద్రశేఖర రావులతో కలిసి జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పోలింగ్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ సందర్భంగా జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద, ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని, పోలైన ఓట్ల సంఖ్యను ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకునేలా పోలింగ్ అధికారులు సిబ్బందిని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. హైని ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ డీకే బాలాజీఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా మాచవరం హైనీ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### సీనియర్ వైసీపీ నాయకులు బెస్త నాగభూషణను పరామర్శించిన

# పెనుకొండ సీనియర్ లాయర్ భాస్కర్ రెడ్డి (ఏజిపి)

**పెనుకొండ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు బెస్త నాగభూషణ వైద్య చికిత్స అనంతరం కొత్తపల్లి క్రాస్ వద్ద గల స్వగృహంలో ఉన్నారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న పెనుకొండ కు చెందిన సీనియర్ లాయర్ భాస్కర్ రెడ్డి(ఏజీపీ) గురువారం ఆయన స్వగృహానికి వెళ్ళి ఆయనను పరామర్శించి, యోగ క్షేమాలు తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య వెలుగు పత్రిక అనంత ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బి శ్రీనివాసులు, తుంగోడు దర్గా జాగీర్దార్ జిక్రియా, తదితరులు పాల్గొన్నారు.









### పోసాని కృష్ణ మురళి అరెస్టును ఖండించిన నియోజకవర్గ

# వైసిపి ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** పోసాని కృష్ణ మురళి అరెస్టు కక్ష సాధింపు అని జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు తెలుగు ప్రజలకు సుపరిచితుడు, వైసిపి నాయకుడు పోసాని కృష్ణమురళి అనారోగ్యంతో బాధపడుతున్న కక్ష సాధింపు చర్యగా పోలీసులు అరెస్టు చేయటం దారుణం. సోషల్ మీడియాలో కామెంట్స్ చేసిన




వారిని ఒకవైపు సుప్రీంకోర్టు, హైకోర్టులు అరెస్టు లు చేయవద్దంటున్న రాష్ట్రంలో భయానిక వాతావరణం సృష్టించడం కోసం కూటమి ప్రభుత్వం దిగజారి ప్రవర్తిస్తుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో ఉంది. అరెస్టులపై ఉన్న శ్రద్ధ సూపర్ సిక్స్ పథకాల అమలపై ప్రభుత్వం చూపించాలి,కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు ,వారికి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు.

### చట్టం ఎవరి చుట్టం కాదు నటుడు...

# పోసాని అరెస్ట్ సభబే:కొమ్ము రాజు

**ఆలూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం లో సినీ నటుడు వైఎస్ఆర్సిపి నాయకుడు పోసాని మురళి కృష్ణ గత వైసిపి ప్రభుత్వం హయాంలో మీడియా ముందు



ఇష్టానూసారంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఆయన భార్య పిల్లలపై అలాగే చంద్రబాబు నాయుడు, లోకేష్ ల పై సభ్యసమాజం తల దించుకునేల నీచమైన భాషతో అనేకమర్లు మాట్లాడాదని సుమారు ఆరు చోట్ల అతనిపై కేసులు నమోదు అయ్యి బుధవారం రోజున అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ అరెస్ట్ సబబేనాని రాజకీయాల్లో పాలసీలు పై విమర్శ ప్రతి విమర్శలు ఉండాలి కానీ గత ప్రభుత్వం లో కొందరు భూతులు మాట్లాడి ఇప్పుడు జైలు పాలు అవుతున్నారు. ఏ రాజకీయ నాయకుడైనా రాజకీయపరంగా మాత్రమే మాట్లాడాలని వ్యక్తిగత విషయాలపై మాట్లాడితే ఇలాంటి అరెస్టులు తప్పవని చట్టం తన పని తానే చేసుకోనిపోతుందని పోసాని అరెస్టుకు కూటమి ప్రభుత్వని సంబంధం లేదని పోసాని అరెస్టు ను వైసీపీ రాద్ధాంతం చేస్తుందని తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు కొమ్ము రాజు ప్రకటన లో తెలిపారు.

# నా ఓటుని ఏ విధంగా తొలగించారు..?

**ఉద్దేశపూర్వకంగా తొలగించిన అధికారిపై విచారించి చర్యలు తీసుకోవాలి - కరిసే మధు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 27 సూర్య న్యూస్.** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండల కేంద్రమైన వత్సవాయి లో పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియలో తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి వెళ్లి న మక్కపేట గ్రామానికి చెందిన కరిసే మధు తన ఓటు హక్కును వినియోగించుకొనుటకు వెళ్ళగా సంబంధిత శాఖ అధికారులు తనకు ఓటు లేదని తెలియ జేయడంతో. ఒక్కసారిగా మధు అవాక్కయ్యాడు ఉన్నత విద్యావంతుడై ఎన్నో సంస్థలు నెలకొల్పి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న కరిసే మధు అందరికీ సుపరిచితుడే. ఎన్నికల నియమావళి ప్రకారమే ముందస్తుగానే తను ఓటు కోసం నమోదు చేసుకున్నానని. గ్రామ విఆర్వో కూడా తనకు ఓటు వచ్చిందని తెలియజేశారు. ఈ ప్రక్రియలో భాగంగానే ఓటు హక్కును వినియోగించుకొనుటకు పోలింగ్ కేంద్రం వద్దకు రాక ఓటు లేదని చెప్పడంతో వీఆర్వో ఇచ్చిన నకలతో





అదేవిధంగా సంబంధిత అధికారి తనకు ఓటు లేదని ఇచ్చిన పత్రంతో పోలింగ్ కేంద్రం వద్ద నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఇటువంటి సమస్యలు ఉన్నాయని గ్రామ రెవెన్యూ అధికారులు ఓటు ఉందని సాంక్షన్ అయిన పత్రాలు ఇచ్చినప్పటికీ పోలింగ్ కేంద్రం వద్ద ఆ ఓటు చూపించకపోవడం నిరాశ నిస్పృహలకు గురి చేసిందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా భారత రాజ్యాంగం కల్పించిన నాకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును తొలగించిన అధికారిని విచారించి ఏ స్థాయి వారిపైనైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ,ఈ సమస్య పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పత్రిక ముఖంగా తెలియజేశారు.

సూర్య



### రాష్ట్ర అభివృద్ధిని మరచి వైకాపా నాయకులపై కక్ష సాధిస్తున్న

## నారా లోకేష్ రెడ్బుక్ రాజ్యాంగ పాలనా

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి వైకాపా నాయకులపై కక్ష సాధిస్తున్నారని ఆలూరు




తాలూకా ఎమ్మెల్యే బి. విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తన స్వగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై నెలలు గడుస్తున్న ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకుండా మీనమేషాలు లెక్కపెడుతోందని అన్నారు. అయితే రాష్ట్రంలో ఇప్పటిదాకా సూపర్ సిక్స్ పథకాల ఊసే లేదని కానీ నారా లోకేష్ రెడ్బుక్ పాలన మాత్రం బేశుగ్గా జరుగుతోందని ఇందులో భాగంగానే మొన్న వల్లభనేని వంశీ అక్రమ రెస్టు నేడు పోసాని కృష్ణమురళి అరెస్టులే సాక్షాలని అన్నారు. అసలు అరెస్టులు ఏకారణంతో చేస్తున్నారని అడిగినా, చెప్పకుండా కారణం లేని అరెస్టులతో రాష్ట్ర అభివృద్ధిని మరిచి, రెడ్ బుక్ లో నారా లోకేష్ ఎవరి పేర్లైతే రాసుకున్నారో, వారే లక్ష్యంగా అరెస్టులు చేస్తూ కొత్త పాలనకు తెర లేపుతున్నారని మండి పడ్డారు. అరెస్టులతో రాష్ట్రం అరాచక పాలనకు దారితీస్తున్నదనిట్టిని పక్కనపెట్టి ప్రజా అభివృద్ధి సంక్షేమం వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్న గొట్టిగల్లు మండలంలోని

## శివాలయాల్లో భక్తులు కిటకిట

**శంభోశివ శంకర నామస్మరణముతో మారు మ్రోగాయి**

**చిన్న గొట్టిగల్లు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలంలోని శివాలయాల్లో భక్తులు కిటకిట శంభు శివ శంకరనామస్మరణంతో మారు మోగాయి. అంతేకాకుండా హర హర





మహదేవ అంటూ శివ నామస్మరణముతో భక్తులు పరవశించి పోయారు. చిన్న గొట్టిగల్ కట్టకింద శివాలయం ఆలయంలోనూ మరియు చట్టేవారి పాలెంలో వెలసిన బండ కొండ శివాల యంలోనూ భక్తులు పరమశించిపోయారు. అంతేకాకుండా ఉదయం నుంచి ఓంకార స్వరూప డైన పరమశివుడికి అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగి భక్తులతో ఆలయాలు పొట్టెత్తాయి. అంతేకాకుండా భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. భక్తులకు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు మరియు రుచికరమైన భోజనాలు పంపిణీ చేశారు. అంతేకాకుండా చిన్నగొట్టిగల్లు మండల ప్రజల సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని అర్చకులు చిన్నారి స్వామి మరియు శివాలయం ధర్మకర్త భక్తాత్సవ తెలియజేశారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారక భవనం నిర్మాణానికి కేటాయించిన

## స్థలంలో రాళ్ళను తొలగించాలి

**సిపిఎం దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:-** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న గ్రామ సర్వే నంబరు 539 డాష్ 2 540-2 లో ఉన్న 71 సెంట్ల



స్థలాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారక భవనానికి కేటాయించాలని గత మూడు సంవత్సరాలుగా ఆందోళన లు చేస్తున్న సంగతి తెలిసిందే ఈ స్థల ములో కొద్దిమంది ఆక్రమించుకొని రాళ్లు కంకర వ్యాపారాలు చేస్తూ భవన నిర్మాణానికి ఆటంకాలు చేస్తున్నారు తొలగించాలని అంబేద్కర్ స్మారక భవనానికి నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం దళిత గిరిజన ప్రజా సంఘం నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మండల కార్యదర్శి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర చైర్మన్ వర్కింగ్ చైర్మన్ డి సి ఆర్ దాసు ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు సూరి కొర్రపాడు నాగేంద్ర శివారెడ్డి శ్రీనివాసులు పుల్లయ్య నాగేంద్ర నెట్టికంటయ్య సంజీవరెడ్డి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు మండల తహసిల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, ఈ స్థలంలో రాళ్ళను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని జెసిబిని ద్వారా తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. విఆర్వోలు ఓబులేసు మనో లాల్ నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మాది మాటల ప్రభుత్వం కాదు


## చేతల ప్రభుత్వం

**బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత**

**పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు మాగుంట





లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో" ప్రధానమంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యో జన" (PMAJAY) పథకం ద్వారా ఎంపిక అయిన 16 మంది ఎస్సీ సోదర సోదరీమణులకు 35 లక్షల రూపాయల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సామా జికంగా వెనుకబడ్డ ఎస్సీ సోదర సోదరీమణులను ఆర్థికంగా ఆదుకు నేందుకు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆచరణలో నిరూపిస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నాగరాజకుమారి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి మండల నాయకులు ఇంతా మల్లారెడ్డి, బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రావెళ్ల వీరేంద్రనాయుడు, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వెలుగు సిసిలు పాల్గొన్నారు.

# 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**- ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్ఐ. లలితా బాయి**

**నాటు సారా తయారుచేసిన విక్రయించిన చర్యలు తప్పవు - ఎస్సై నవీన్ బాబు**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:**



నియోజకవర్గం లోని హొళగుంద మండలం నెరనణికి, కొత్తపేట గ్రామాలలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ పోలీసులు దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఎస్సై లలితా బాయి, ఎస్ఐ. నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు తమ సిబ్బందితో కలిసి నెరనికి తాండా, కొత్త పేట గ్రామాలలో దాడులు




నిర్వహించారు. అనంతరం నవోదయం 2.0 లక్ష్యాన్ని వివరిస్తూ అవగాహన కల్పించారు .హాలహర్వి మండలంలోని విరుపాపురం గ్రామంలో దాడులు నిర్వహించి ఓ వ్యక్తి వద్ద నుండి 58 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. పలు గ్రామాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 లక్ష్యాలను



ఆయా గ్రామాలలో వివరిస్తూ మద్యం సారా అమ్మడం వల్ల కలిగే నష్టాలను వారికి తెలిపారు. నాటు సారా తయారుచేసిన లేదా విక్రయించిన శిక్షకు అర్హులేనని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మాలవ్య ,సోమేశు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీం బాబా ఆశ్రమంలో శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

## పెనుకొండ లాయర్ భాస్కర్ రెడ్డి (ఏజీపీ)





**సోమందేపల్లి ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండల కేంద్రం చాకర్లపల్లి లో ఉన్న ఇబ్రహీం బాబా ఆశ్రమంలో మహా శివరాత్రి ని పురస్కరించుకొని ఆ పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెనుకొండ కు చెందిన లాయర్ భాస్కర్ రెడ్డి (ఏజిపి),వి.పి చంద్రశేఖర్, ప్రత్యేక పుజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆ పరమశివుడి దీవెనలు, అలాగే ఇబ్రహీం బాబా వారి, చల్లని చూపుప్రజలపై ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు పులహారంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## పట్టణంలో రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం

**మున్సిపల్ కమిషనర్ జి.రాముడు**

**పులివెందుల ఫిబ్రవరి27 సూర్య న్యూస్:** నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు కారణముగా 27 - 2 - 2025 గురువారం 28.02.2025



శుక్రవారము రెండు రోజులు పులివెందుల పట్టణంలోని బాకరాపురం, నగరి గుట్ట ప్రాంతంలోని మంగళ కాలనీ, ఎస్సీ కాలనీ, క్రిస్టియన్ లైన్, సియోనుపురం ప్రాంతంలోని అహోబిలాపురం, శ్రీనివాస థియేటర్ వెనుక భాగమున నీటి సరఫరాకు అంతరాయం కలుగునని మున్సిపల్ కమిషనర్ జి.రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సదరు ప్రాంత ప్రజలు అంతరాయం గమనించి పురపాలక సంఘము నకు సహకరించవలసిందిగా ఆయన పట్టణ ప్రజలను కోరారు. మరమ్మత్తు పనుల సమస్య సరిదిద్దిన వెంటనే శనివారం రోజు నీటి సరఫరా యధావిధిగా చేయబడుతుందని అత్యవసరం దృష్ట్యా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయబడునని తెలిపారు. నీటి ట్యాంకర్ల కొరకు సంబంధిత ఇంజనీరింగ్ కార్యదర్శిని సంప్రదించ వలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## ఎస్ఎస్వి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**హొలగుంద ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎస్వి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్పంచ్ చలవాది రంగమ్మ, కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ,



వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా 8వ సారి వేసవిలో ప్రయాణికులకు అలసటతోపాటు దాహం తీర్చడం కోసం చలివేంద్రాన్ని ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరు అలవర్చుకొని సేవా భావంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు శేషప్ప, మరిమల్ల, సిద్ధప్ప ,చిన్న లింగన్న అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ , నాగమద్దయ్య,అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి

## సాధారణ తనిఖీ

**రాయదుర్గం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య మరియు అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి సాధారణ తనిఖీలలో భాగంగా ఓబులాపురం ఎక్సైజ్ చెక్పోస్ట్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు



చేయడమైనది. రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డి. హీరే హాల్ వైన్ షాపు మరియు మహాలక్ష్మి వైన్స్ తనిఖీ చేసి తగు సూచనలు చేయడమైనది. అలాగే రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ను తనిఖీ చేసి పెన్డింగ్ కేసుల విషయాలలోనూ మరియు కర్ణాటక అక్రమ మద్యం సంబంధిత అంశాలలో తగు సూచనలు చేయడమైనది. తనిఖీలలో ఉన్న తాధికారుల వెంట ఎక్సైజ్ సీఐ.మహేష్ కుమార్ మరియు ఎస్సై పవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**వ్యక్తి అరెస్టు**

**మంత్రాలయం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో గురువారం ఉదయం గ్రామ శివారులో హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ రామాంజులు తన




సిబ్బందితో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ గల వాహనం ను తనిఖీ చేశారు. అందులో డ్రైవర్ తో పాటు ఇంకొక వ్యక్తి ఉన్నారని సిఐ తెలిపారు. ప్రక్కన ఉన్న వ్యక్తి డోర్ తీసి పరారయ్యాడు అని అన్నారు. అనుమానం వచ్చిన పోలీసులు వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో కర్నాటక రాష్ట్ర నుండి తెచ్చిన మద్యం బాక్స్ 34 ఒరిజినల్ ఛాయిస్ (3264)టెట్రా ప్యాకెట్లు సుమారు మద్యం మార్కెట్ విలువ 2,60,000 రూపాయలు పట్టుకున్నారు. డ్రైవర్ ను విచారించగా కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామం దూదేకుల శేక్షావలి తండ్రి దూదేకుల గిడ్డయ్య 27 సం కర్నాటక రాష్ట్ర రాయచూర్ జిల్లా గిల్కసూగూర్ నుండి 34 బాక్స్ మద్యం తెచ్చినట్లు తెలిపారు. వీరిద్దరి ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు పరారైన వ్యక్తిని త్వరలో పట్టుకొని కోర్టు లో హాజరు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ,కానిస్టేబుల్ విజయ్ కుమార్, జమీర్ బాషా, సోమశేఖర్,లక్ష్మన్న,సిబ్బంది సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

**రాడ్ బెండర్ కార్మికుల సృజనాత్మకతతో రూపుదిద్దుకున్న శివలింగం అద్భుతం: జనసేన నేత వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా గుంతకల్లు పట్టణం వాల్మీకి నగర్ జనసేన శ్రేణుల ఆత్మీయ ఆహ్వానం మేరకు సరస్వతీ విద్యా మందిర్ స్థానిక రైల్వే బ్రిడ్జ్ దగ్గర వెలిసిన శ్రీ శ్రీ మకర లింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్న గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మరియు కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి జరగాలని లింగార్చన చేసి అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, కార్మికులు ఎంతో శ్రమించి వారి సృజనాత్మకతతో రూపుదిద్దిన మహా శివలింగం అద్భుతం అని నిర్వాహకులను, కార్మికులను అందరినీ పేరుపేరునా అభినందించారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారంతో శ్రీ మకర లింగేశ్వర స్వామి అనుగ్రహంతో ఆలయా ధూప దీప నైవేద్యానికి, దేవాలయం





అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి నగర్ కాలనీవాసులు, రాడ్ బెండర్ కార్మికులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు బి.సుధాకర్, కావాలి బంగారు నాయుడు ,బి.సుధాకర్, బి.లక్ష్మణ్, కావాలి జనార్దన్ నాయుడు, బొగేశ్, పూజారి మల్లయ్య, ఎంపి.తేజేశ్వర్, వాల్మీకి రంగా జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ జనసేన సీనియర్ నాయకులు కసాపురం నందా, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, అమర్, విజయ్ మైనార్టీ నాయకుడు దాదు, లారెన్స్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య



## దేవరగట్టు మాళ సహిత మల్లేశ్వర స్వామికి

# ప్రత్యేక పూజలు

**హొళగుంద ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండలంలోని దేవరగట్టు లో వెలసిన మాళ సహిత మల్లేశ్వర స్వామికి గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు





ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయాన్నే మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు మహా మంగళహారతి బిల్వర్చన తదితర ప్రత్యేక పూజలను జరిపి వచ్చిన భక్తులకు ధూప దీప నైవేద్యాలు, తీర్థ ప్రసాధాలను అందజేశారు. అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. అదేవిధంగా మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో సైతం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజా పంపన్న గౌడ్ ,శివశంకర్ గౌడ్, రాజా సిద్ధార్థ గౌడ్ లు భక్తుల కోసం అన్నదాన ప్రసాదాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

**ఎల్లార్తి షేక్షావలి,శాషావలి దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు..** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి ,హజరత్ శాషావలి దర్గాలలో గురువారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక ఫాతిహాలను చదివించారు. అమావాస్య సందర్భంగా దర్గా ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు మరియు వక్ఫ్ బోర్డు అధికారులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్

**ఆత్రేయపురం /కొత్తపేట ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది.ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో









ఓటు హక్కును ఓటర్లు తమ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వారి ఓటు హక్కును కొత్తపేటలో వినియోగించుకోగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొత్తపేట డివిజన్ పరిధి నియోజకవర్గంలో మండలాలు ఆలమూరు1520, 77శాతం ఆత్రేయపురం, 1244, 77శాతం రావులపాలెం2573, 69 శాతం కొత్తపేట2831, 72 శాతం అయినవిల్లి1792, 71 శాతం, పి గన్నవరం1980, 76శాతం, అంబాజీపేట1822,74,శాతం టోటల్ గా కొత్తపేట డివిజన్ పరిధిలో 73.60 పోలింగ్ నమోదయినట్లు అధికారులు తెలిపారు. టోటల్ వాటర్స్ 18698 వినియోగించుకోవలసి ఉండగా,13763 ఓటర్లు మాత్రమే వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 8012 స్త్రీలు 5750 మంది ఓటు వేశారు.

## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 27సూర్య న్యూస్ :** కృష్ణాజిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి కృషిచేసిన ప్రతి







ఒక్క పోలీస్ అధికారికి ,సిబ్బందికి అభినందనలు – జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర రావు, ఐపిఎస్ ఈరోజు ఉదయం నుండి ఉమ్మడి కృష్ణ–గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సమయస్ఫూర్తి తో పనిచేసిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్ అభినందించారు. సిబ్బంది అందరి సమిష్టి కృషి కారణంగానే విజయవంతం అయిందని తెలిపారు. ఎస్పి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూఅందులో పోలింగ్ కేంద్రాలు– 77, పోలింగ్ లొకేషన్స్ – 31( 13 క్రిటికల్,18 నార్మల్)మచిలీపట్నం సబ్ డివిజన్ 18 పోలింగ్ స్టేషన్లు, 8 పోలింగ్ లొకేషన్లు.గుడివాడ సబ్ డివిజన్ 22 పోలింగ్ స్టేషన్లు, 9 పోలింగ్ లొకేషన్లు. గన్నవరం సబ్ డివిజన్ 26 పోలింగ్ స్టేషన్లు, 7 పోలింగ్ లొకేషన్లు. అవనిగడ్డ సబ్ డివిజన్ 11 పోలింగ్ స్టేషన్లు, 7 పోలింగ్ లొకేషన్లు ఎస్పీ పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను, తదుపరి మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని గూడూరు, మచిలీపట్నం పరిధిలోని జై హింద్ హై స్కూల్, హిందూ కాలేజ్, సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్, కేంద్రాలను ప్రత్యక్షంగా పర్యటించారు.జిల్లా ఎస్పీ మొత్తం పర్యవేక్షణలో అడిషనల్ అడ్మిన్ వివి నాయుడు గుడివాడ ,గన్నవరం సబ్ డివిజన్లు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ అవనిగడ్డ, బందర్ సబ్ డివిజన్ పర్యటించి, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. 15 రూట్ మొబైల్స్ లకు ఎస్సై స్థాయి అధికారులు, 13 స్ట్రైకింగ్ ఫోర్స్‌కు సిఐ స్థాయి అధికారులు, 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కు డీఎస్పీ స్థాయి అధికారులు ఇన్చార్జి గా వ్యవహరించి ప్రతి బందోబస్తును పటిష్టంగా నిర్వహించారు. ఇదే స్ఫూర్తిని కొనసా గించి, ఏ బందోబస్తు అయిన సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేద్దామని తెలిపారు.

# కృష్ణ మురళి అరెస్ట్ రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేయడమే

**: రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు**

**పోలీసులకి వైసీపీ శ్రేణులకి స్వల్ప వాగ్వాదం ...పోసాని కృష్ణ మురళిని చూస్తామని అడిగిన వైసిపి శ్రేణులు నిరాకరించిన పోలీసు యంత్రాంగం**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:**

అనుచిత వ్యాఖ్యల కేసులో ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించిన మాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సినీ నటుడు పోసాని కృష్ణ మురళి కేసు విచారణలో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసులు పోసాని కృష్ణ మురళిని ఓబులవారిపల్లి కి తరలించడం జరిగింది కౌలార్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద కృష్ణ మురళిని చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు కొరమట్ల శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో ఉన్న పోసాని కృష్ణ మురళిని చూడాలని సిఐ వెంకటేశ్వర్లు అనుమతి కోరగా కలిసేందుకు వీల్ లేదంటూ పోలీసులు అనుమతి నిరాకరించడంతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిఐ భక్తవత్సలం పోలీసులకు మధ్య స్వల్ప పార్టీ వాగ్వాదం చోటు చేసుకుంది పోలీసులు అనుమతి నిరాకరించడంతో మీడియా వేదిక మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడి ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలను అపహరించి భయాందోళన





కలిగించే విధంగా ప్రవర్తించి అప్ ప్రజాస్వామ్యకంగా పోలీసులు తీరు ఉందని కొరముట్ల శ్రీనివాసులు ప్రశ్నించారు ఓటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మాజీ మంత్రి ఆళ్ల నానినీ తాజాగా కృష్ణ మురళి అరెస్టును చూస్తూ ఉంటే రాష్ట్రంలో రాజకీయంగా ఎదుర్కోలేక కక్షిపూరితమైనటువంటి చర్యలకు పాల్పడుతున్నారన్నది స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఈ సందర్భంగా తెలిపారు ఎంపీ మిథున్ రెడ్డి పై రాళ్ల దాడి జరిగినప్పుడు ఈ పోలీసు వ్యవస్థ ఏమైందని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి, పూజా రెడ్డి ఓబులవారిపల్లె మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి డి ఆర్ యు సి సి మెంబర్ తల్లం భరత్ కుమార్ రెడ్డి సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి, యువ నాయకులు మారే సుకుమార్ టంగుటూరి కృష్ణారెడ్డి వడ్డీ చెంగల్రెడ్డి, అన్నమయ్య జిల్లా యూత్ ఇంచార్జ్ శివారెడ్డి, మత్తయి దామెర్ల సిద్దయ్య జివి రమణ, వైయస్ కరిముల్లా, సర్పంచ్ ఈశ్వరయ్య దేసయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రమణీయం శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ**

**నందవరం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** శివరాత్రి ఉత్సవాలు పురస్కరించకుని, గురువారం నందవరం మండలంలోని గురజాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి





రథోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది . ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రథాన్ని అధిష్టించి పూరవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. రథోత్సవం ముందు భక్తులు శివనామ స్మరణ, డప్పు వాయిద్యాలు, భజన బృందాలు, సంకీర్తనల నడుమ కోలాహలంగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు అందించారు. అశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి రథాన్ని వీధుల్లో విహరించి యథాస్థానానికి చేరిన తర్వాత స్వామివారిని తిసుకువచ్చి హారతి ఇచ్చారు. అంతకుముందు వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని అర్చన, కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయంగేశ్వర రెడ్డి రథోత్సవం కార్యక్రమం పాల్గొన్నారు.అలాగే నందవరం లో వెలసిన శ్రీ మల్లికర్జునస్వామి దేవాలయం నందు సాయంత్రం స్వామివారి ప్రభోస్తవం కార్యక్రమం అశేష భక్తుల నడుమ ప్రభూస్తవం నిర్వహించారు. అలాగే నంది కోళ్ళ సేవ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా.డీఎస్పీ మహీంద్రా బాబు, నందవరం ఎస్ ఐ శ్రీనివాసులు ,భారీ బందోబస్తు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా బ్రహ్మ రథోత్సవం

**హిందూపురం ఫిబ్రవరి 27సూర్య న్యూస్** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి లొ అంగరంగ వైభవంగాబ్రహ్మ రాథోస్తవం గురువారం నిర్వహించడం జరిగింది.శివరాత్రి పండుగ





పురస్కరించుకొని ఆలయం లొ శివ,పార్వతుల ఉత్సవ విగ్రహా లకు వేద పండితుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. టెంపుల్ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను తీసుకోని వెళ్లి రథం పై అధిరోహించారు, అనంతరం రథన్నిలేపాక్షి పురా విధుల గుండా ఊరేగించారు. తిల కించడానికి విదేశాల నుండి రాష్ట్ర నలుమూలల నుండి కర్ణాటక ఆంధ్ర తమిళనాడు తదితర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులైనారు. లేపాక్షి ఉత్సవాలు తిలకించడానికి వచ్చిన భక్తులకు లేపాక్షి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మల్లన్న గారి వెంకటేష్, చలపతి, తదితరులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం తిలకించడానికి హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, రాష్ట్ర కురుబ సంఘం డైరెక్టర్ పరిమళ, తదితరులు హాజరైనారు

## కావలి హాస్పిటల్‌లో

# తనకే అందని వైద్యం

**భోరున విలపించిన దేశం సీనియర్ నేత గుండ్లపల్లి**

**నెల్లూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** కావలి ఏరియా వైద్యశాలలో పేదలకు వైద్యం అందటం లేదని పర్యవేక్షించాల్సిన కమిటీ సభ్యులు చూస్తూ ఉంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుండ్లపల్లి మురళి యాదవ్ పేర్కొన్నారు.





గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం పేదలకి మెరుగైన వైద్యం అందించాలని కృషి చేస్తుంటే, అలానే కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి కూడా పేదలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా ఏరియా హాస్పిటల్ లో పేదలకు వైద్యం అందటం లేదన్నారు . బుధవారం రోజున నాకు ఆరోగ్యం బాగోలేక ఎమర్జెన్సీగా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లాల్సి వెళ్లానని అక్కడ సెక్యూరిటీ సిబ్బంది నా పట్ల దురుసుగా ప్రవర్తించి నాతో వాదనకు దిగారని తెలిపారు. దీంతో నాకు బీపీ కూడా 200 వరకు పెరిగిందని అన్నారు. బాగోలేక హాస్పిటల్ కి వెళితే అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా అక్కడ చూస్తూ ఉన్నారే కానీ వారు కూడా సెక్యూరిటీ వారిని మందలించలేదన్నారు. అలానే డాక్టర్లు కూడా తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్నారని ఎమర్జెన్సీగా బాగా లేకపోయినా టాబ్లెట్లు ఇచ్చేందుకు కూడా మీరు అక్కడికి వెళ్ళండి, ఇక్కడికి వెళ్ళండి అంటూ తిప్పుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కానీ ఆయన ఆశయాలకు ప్రభుత్వ హాస్పిటల్ లో కమిటీ సభ్యులు తూట్లు పొడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నాకు జరిగిన అవమానాన్ని, మాకు అందని వైద్యం గురించి కంప్లైంట్ బుక్ లో కంప్లైంట్ చేస్తానన్నా నీకు దిక్కున వారికి చెప్పుకోమని కంప్లైంట్ బుక్ ఇవ్వరని అక్కడ సిబ్బంది తెలిపారని అన్నారు. చదువుకున్న మాలాంటి వారికే అలా జరుగుతుంటే పేదల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.ఇక్కడ జరుగుతున్న విషయాలను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఇప్పటికైనా హాస్పిటల్ కి వచ్చే పేదల పట్ల వైద్యులు, సిబ్బంది సేవా భావంతో పనిచేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ప్రమాదవశాత్తునీటి తొట్టిలో పడి చిన్నారి మృతి


**రుద్రవరం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో నీటి తొట్టిలో పడి ఏడాది చిన్నారి మృతి చెందిన సంఘటన ప లువురిని కన్నీరు తెప్పించింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన చిన్న రాయుడు, నీరజ దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో చిన్న కుమారుడు సూర్య(1) కు ఏడాది వయస్సు ఉంది. తల్లిదండ్రులు ఇంటిదగ్గర పనులు చేసుకుంటూ ఉండగా చిన్నారి సూర్య ఆడుకుంటూ నీటి తొట్టి లో పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు దుఃఖంతో విలపించారు. చిన్నారి మృతి చెందడంతోగ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



# నా స్థలాన్ని ఆక్రమించారు న్యాయం చేయండి తహసిల్దార్ సారు

**కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నామంటూ వృద్ధ దంపతులు ఆవేదన**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** నా స్థలాన్ని ఆక్రమించారు నాపై దయ చూపండి అంటూ రుద్ద దంపతులు ఆవేదన వ్యక్తపరిచారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేదంటూ వారరు వివరించారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన నాయుడు నూకమ్మ భర్త వెంకటేశ్వరరావు, ఇరువురు వృద్ధులు వీరికి ఒక కుమార్తె ఉన్నారు. 2011 సంవత్సరంలో ప్రభుత్వం వాటర్ ట్యాంక్ సమీపంలోని సెంటున్నర స్థలం ఇచ్చారు. అప్పటినుండి వీరికి ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలతో సతమతం అవడంతో ఇల్లు కట్టుకుని దారి లేక పరాయి పంచన పూరిగుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. అయితేమూడు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం వారు తనకిచ్చిన స్థలంలో రేకుల షెడ్డు వేసుకుని ఉండేందుకు స్థలం దగ్గరికి వెళ్ళగా స్థలం ఇరువైపులా ఉన్న వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించి నీకు స్థలం లేదు అంటూ దౌర్జన్యానికి దిగి బెదిరించారు. దౌర్జన్యం చేసిన వారికి ఎదురెళ్ళ స్తోమత లేక ఏమీ చేయలేని పరిస్థితిలో, 17 తారీకు ఏప్రిల్ నెల 2023 సంవత్సరం తేదీన అమలాపురం కలెక్టర్ కు స్పందన ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల వెంటనే సంబంధిత అధికారులకు సర్వే చేసి



ఈమె స్థలం సర్వే చేసి ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అయితే కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా, అప్పటి రాజవరం పంచాయతీ అధికారులు ఎటువంటి సర్వేలు చేయకుండా సమస్య పరిష్కారం అయినట్లుగా నమ్మించి నాయుడు నూకమ్మ భర్త వెంకటేశ్వరరావును తాసిల్దార్ కార్యాలయానికి పిలిసి ఫోటో తీసుకుని వేలిముద్రలు వేయించుకుని మీ సమస్య తీరిపోయింది మోసం చేశారని వివరించారు. అయితే అప్పటినుండి ఆక్రమించే స్థలాన్ని ఖాళీ చేయకపోగా, మాపై దౌర్జన్యానికి దిగుతున్నారని, ఆవేదన వ్యక్తపరిచారు. అయితే మళ్లీ తిరిగి నెల పై కొన్ని రోజుల కిందట తిరిగి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఈ విషయాన్ని ఎమ్మార్వో టి రాజేశ్వరరావుకు విన్నవించుకుని న్యాయం చేయాలని చెప్పగా ఆయన దరఖాస్తు తీసుకుని మీరు వెళ్లిపోండి. మీ సమస్య పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారని. నెలలు కావస్తున్న ఈ విషయంపై తహసిల్దార్ టి రాజేశ్వరరావు ఎటువంటి స్పందన లేదంటూ కార్యాలయం చుట్టూ ఇన్ని రోజులు తిరుగుతున్నామని, సమస్య పరిష్కారం కావడం లేదని వెంకటేశ్వరరావు అతని భార్య వివరించారు. వయసు 75 మీదికి రావడంతో అతనికి వచ్చే పింఛన్ ద్వారా వచ్చే డబ్బుతోనే భార్యాభర్తలిద్దరూ జీవనం సాగిస్తున్నారు. మళ్లీ కలెక్టర్ వారి కార్యాలయానికి వెళదారంటే దారి ఖర్చులు కూడా లేని పరిస్థితి లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్

**కలెక్టరేట్ నుంచి పోలింగు సరళని పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** జిల్లా స్థాయి లో క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు టేలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్న





తూర్పుగోదావరి కలెక్టర్ పి ప్రశాంతి పోలింగ్ కేంద్రంలో విధుల్లో గో ఉన్న అధికారులను, సిబ్బందికి మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలి. ఓటర్లు సంఖ్య ఆధారంగా చర్యలు తీసుకోవాలి ఏటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించాలి ఓటర్ల క్యూ లైన్స్ బయట ఉండాలనీ.ఒకరి తరవాత ఒకరిని పోలింగ్ కేంద్రము లోకి ఓటు వేసేందుకు అనుమతించాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో/ ఏ ఆర్ వో టి సీతారామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం శివపార్వతుల కళ్యాణం

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** పట్టణంలోని కోటా వీధిలో బలిసిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల





కల్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా రమడియంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం తెల్లవారుజామున ఆలయంలో ప్రధాన అర్చకులు పంచామృతాభిషాయకం, బిల్వార్చన, మహా మంగళ హారతి రుద్రాభిషేకం ఒంటి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వీక్షించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అర్చకులు మల్లికార్జున స్వామి ఎర్రిస్వామి నేరనికి వినోద్ స్వామి సతీష్ స్వామి హాలహర్వి రాజశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


**ఇంగలదహాల్ గ్రామంలో శివపార్వతుల కళ్యాణం..** గ్రామంలో శివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం ఉదయం కల్యాణమహోత్సవం నిర్వహించారు. సాయంత్రం శివ పార్వతుల విగ్రహ మూర్తులను పల్లకిలో ఆది బసవేశ్వర స్వామి ఆలయం నుండి గ్రామంలోని పుర వీధులగుండా డప్పు మేళతాళాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపులో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ భక్తులు పాల్గొని శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా ముగించారు.

### జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

## మూడు నెలల పొడిగింపు

**కర్నూలు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కర్నూలు సమాచార శాఖ డిఐపీఆర్వో జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో అందచేయాలని డిఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

### ఇనగండ్లలో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం



**సి.బెళగల్ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో వెలసిన పార్వతీ పరమేశ్వరుల రథోత్సవాన్ని గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.పార్వతీ పరమేశ్వరుల రథోత్సవ ఊరేగింపులో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలు భక్తిలో మునిగిపోయారు.

### సంక్షేమ పథకాల అమలు అర్హులకే..

## టీడిపి యువనేత గిరి మల్లేష్ గౌడ్

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరి పార్టీలకు అతీతంగా అందేలా ప్రతి కార్యకర్త



గ్రామ స్థాయిలో చూడాలని టీడిపి యువనేత గిరి మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక టీడిపి కార్యాలయంలో ఆయన టీడిపి నాయకులతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హౌసింగ్ స్కీమ్ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సహాయం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి ఇల్లు నిర్మించుకునేల చూడాలన్నారు.ప్రతి శనివారం ఆలూరు టీడిపి కార్యాలయంలో ఇంచార్జి వీరభద్ర గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు సమస్యలు విన్నవించుకు కోవాలన్నారు.వచ్చిన విన్నతులను పరిష్కారం కోసం సంబంధిత అధికార్లకు పంపించి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.అనంతరం ఇబ్రహీం ఫంక్షన్ హాల్ లో జూనియర్ ఎన్ టి ఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు డా.నెట్టప్ప కుమారుడు రిసిప్షన్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఆయన వెంట టీడిపి నాయకులు సురేంద్ర, వన్నూర్ వల్లి,నరసప్ప,ముద్దురంగ,వెంకన్న,రామాంజినేయులు పాల్గొన్నారు.

# రావులపాలెం లో వెన్కోబ్ వారి ఉచిత చికెన్ ఎగ్ మేళ

**రావులపాలెం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** చికెన్ గుడ్లు తినండి ఆరోగ్యంగా ఉండండి అంటూ గురువారం రావులపాలెంలో వెన్కోబ్ చికెన్ కంపెనీ, నేషనల్ ఎగ్ కార్పొరేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో చికెను గుడ్డు తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని, ఉచితంగా చికెన్ మంచూరియా, చికెన్ పకోడీ, బాయిల్డ్ ఎగ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెన్కోబ్ చికెన్ రాజమండ్రి మేనేజర్ విజయ భాస్కర్, రావులపాలెం వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ ఉమా మహేశ్వరరావు, డా.పి నితీష వెటర్నరీ ఆఫీసర్ ఆత్రేయపురం, చికెన్ చిక్స్ కమర్షియల్ మేనేజర్ రాజమండ్రి అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత చికెన్ ఎగ్ మేళాని జనం ఎంతో అద్భుతంగా స్పందించి వాటిని స్వీకరించారని, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తెలిపిన వివరాల ప్రకారం మాంసాహార వంటకాలు చికెన్, ఎగ్ లను మనం వండుకునేటప్పుడు 70 నుండి 80 సెంటీగ్రేట్ ఉష్ణోగ్రత వద్ద ఉడుకుతాయని, అలా అంత వేడిలో కుకింగ్ కావడంవల్ల ఎటువంటి వైరస్ లు ఉండవని, మన ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు లేవని డాక్టర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. కొన్ని సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నటువంటి తప్పుడు






ప్రచారాలు నమ్మవద్దని, బర్డ్ ఫ్లూ వైరస్ మనుషులకు సోకదని, ఉడికించిన మాంసాహారాలు గుడ్లు తినడం వల్ల ఎటువంటి ఆరోగ్యకరమైన ఇబ్బందులు తలెత్తవని డాక్టర్ నితీష తెలిపారు. తక్కువ ధరలో ఎక్కువ ప్రోటీన్ దొరికే చికెన్ గుడ్లు వంటి ఆహారాన్ని అందరూ తీసుకోవాలని లేయర్ పౌల్ట్రీ ఫారం కోనసీమ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమం రావులపాలెం పీజే రెస్టారెంట్, అంబేద్కర్ పార్క్ రవికిరణ్ హాస్పిటల్ రోడ్ సెంటర్లోనూ రెండు చోట్ల ఈ ఉచిత చికెన్ ఎగ్ మేళా విజయవంతం చేసిన చికెన్ షాప్ యజమానులకు, పీజే హోటల్ సిబ్బందికి వెన్కోబ్ రాజమండ్రి మెనెజర్ విజయ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడా.ఉమామహేశ్వరరావు ఏడి రావులపాలెం వెటర్నరీ హాస్పిటల్, అనిల్ చికెన్ చిక్స్ కమర్షియల్ రాజమండ్రి, రావులపాలెం హోల్సేల్ చికెన్ వ్యాపారులు అవినాష్ చౌదరి, ఆంజనేయులు గుడివాడ చౌదరి, రావులపాలెం చెకెన్ షాప్ ఒనర్స్, రావులపాలెం రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యులు, చికెన్ లేయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం వివాదంలో వృద్ధునికి తీవ్ర గాయం

**ఆస్పత్రికి తరలించిన పోలీస్ సిబ్బంది**



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లె మండలం మంగళం పల్లె గ్రామంలో ఇంటి స్థలం వివాదంలో ఇద్దరు వ్యక్తులు మధ్య ఘర్షణ చోటు చేసుకుందని మద్దిన శంకరయ్య నాయుడును మాచిన శివయ్య నాయుడును రాయి తీసుకుని తలపైన కొట్టడంతో జరిగిందని బాధితులు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఈ మేరకు కౌలారపాలి పోలీసులు కేసు నమోదు చేసి బాధితున్ని ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టును ఖండించిన

## సమన్వయకర్త దీపిక

**హిందూపురం ఫిబ్రవరి 27సూర్య న్యూస్** వైయస్సార్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి



ఇంచార్జ్ టిఎన్ దీపిక.ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం కట్టలు తెంచుకుంటోందని, ఈ కూటమి ప్రభుత్వం నియంత పాలన చేస్తోందని, కక్షలతో వైసీపీ శ్రేణులను, కళాకారులను సైతం అక్రమ అరెస్టులు చేస్తున్నారని, రెడ్ బుక్ పాలన నడుస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా, జిల్లా వ్యాప్తంగా కాకుండా ఆఖరికి పల్లెల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను ఈ కూటమి ప్రభుత్వం వేధించడం, బాధించడమే ఒక పనిగా పెట్టుకుందని పోసాని కృష్ణమురళి కొన్ని నెలల క్రితమే వారి కుటుంబ సభ్యుల అభిమతం మేరకు రాజకీయాలనుండి తప్పుకున్నట్టు ప్రకటించారు.రాజకీయాల నుండీ తప్పుకున్నా కూడా పోసానిపై పాత కక్షలను మనసులో పెట్టుకొని అక్రమ అరెస్టు చేశారని, గురువారం 27తేదీన ఉండే నోటీసు ఇచ్చి నిన్న హడావిడిగా అరెస్టు చేయడం ఎంత వరకూ సమంజసం అని రెడ్ బుక్ లో రాసుకున్నటువంటి రాష్ట్రంలో వైసీపీకి చెందిన వారిని ఒకరి తరువాత ఒకరిని ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెట్టి, వారిని భయభ్రాంతులకు గురిచేసి మా వైసీపీ నాయకులను మానసికంగా ఎంతో ఇబ్బంది పెడుతున్న ఈ కూటమి ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని, రాష్ట్రంలో ప్రజలు అంతా గమనిస్తున్నారని. ఇలాంటి నీచమైన ధోరణిని మార్చుకొని, ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రజలకు సూపర్-6 పథకాలను అందించాలని అన్నారు. అధికారం ఏ ఒక్కరికి శాశ్వతం కాదని, కూటమి పెద్దలు దీన్ని గమనించుకోవాలని, మా వైసీపీ నాయకుల అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని తీవ్రంగా ఖండించిన దీపిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇకనైనా మా వైసీపీ నేతలను టార్గెట్ చేయడం ఆపండి., ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని ఆమె పత్రిక ముఖంగా పేర్కొన్నారు.

## పేదవారి మధ్యలో పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** పేదవారి మధ్యలో మల్లిపూడి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు.దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రాజు హోమ్ కేర్ సర్వీస్ అధినేత



మల్లిపూడి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా 100 మందికి భోజనాలు అందించడం జరిగింది.కొవ్వూరు గోష్పాద క్షేత్రం దగ్గర ఉన్న పేదవారికి, రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఉన్న రుతువృద్ధుల ఆశ్రమానికి, లెపర్స్ కాలనీలో ఉన్న కుష్టి రోగులకు, గుడ్ కేర్ వృద్ధాశ్రమానికి భోజనాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాషువా పాస్టర్ మల్లిపూడి బాలకృష్ణ కుటుంబ సభ్యులు, మరియు దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు, కిషోర్, ప్రభాస్ లు పాల్గొన్నారు.

### కే ఐ వి ఆధ్వర్యంలో...

## సాంస్కృతి కార్యక్రమాలు

**హిందూపురం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** పట్టణంలోని కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ కేవీ నరేష్ స్వగృహంలో మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలు బుధవారం రాత్రి



కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ పి .శివకుమార్ కళాకారుల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.చిరంజీవి బాల కళాకారిణి రోషిత ప్రియ నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఆలపించిన సంగీత విభావరి తెల్లవారు జాము 4గంటల వరకు సంగీత ప్రియులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ పి. శివకుమార్, ప్రముఖ సాఫ్ట్వేర్ శ్రీధర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి చలపతి, ఏ ఎస్ ఐ నారాయణ ,సాక్షి మనోహర్, గంగాధర్, రామ లక్ష్మి, సంపూర్ణమ్మ ,రామసుజల, ఎస్ఆర్ విజయలక్ష్మి ,వివిధ కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతిరహిత కోవ్వూరుకు కట్టుబడి వున్నాం

**- మా మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దు**

**- వైసీపి నేతల తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం...ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి .డివైడర్ల మధ్య మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి టిడిపి కూటమి పార్టీల నాయకులు బ్రహ్మరథం పట్టారు. సభా వేదిక వరకు గ్రీన్ కార్పెట్ పరిచి మార్గ మధ్యలో పూలు వెదజల్లుతూ అభిమానం చాటుకున్నారు. తేజా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డివైడర్ మధ్య మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఓ మొక్క నాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సామాజిక సేవ కోసం నిధులు వెచ్చిస్తున్న తేజా డెవలపర్స్ ను ఆదర్శంగా తీసుకొని బుచ్చి పట్టణ అభివృద్ధిలో రియల్టర్లు భాగస్వాములు కావాలని కోరారు. ఎవరికి భయపడకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని బుచ్చి ప్రాంత రియల్టర్లకు ఆమె సూచించారు. బుచ్చి పట్టణ వాసుల చిరకాల కలగా మిగిలిన మార్కెట్ నిర్మాణం తనకెంతో సంతోషాన్ని యిచ్చిందన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత, వివాద రహిత కోవూరు సాధనకు కట్టుబడి వున్నానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి





రెడ్డి . లేని అవినీతిని భూతద్దంలో చూపించి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని వైసిపి నేతలను హెచ్చరించారు. తమ మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దని హితవు పలికారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ బాలకృష్ణ, ఎంపిడిఓ శ్రీహరి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్టా సుజాతమ్మ, తాళ్ల వైష్ణవి, రహమత్ బాషా, బెలూం మల్లారెడ్డి టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రాచూరు సత్యనారాయణ, టిడిపి నాయకులు మోర్ల మురళి, ఏటూరి శివరామకృష్ణారెడ్డి, వింజం రామానాయుడు, షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గోపాలపురంలో ఎమ్మెల్సీ
# ఎన్నికలు ప్రశాంతం

**గోపాలపురం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్లు 1777 పోలైన ఓట్లు1194 ఎన్నికలు, 67.19% ప్రశాంతంగా ఏ ఈ ఆర్ ఓ కే. అజయ్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, జేబీ స్కూల్ లో పోలింగ్ బూత్, 259 లో పట్టభద్రుల మహిళా ఓట్లు 278, పురుషుల ఓట్లు,419, కాగా పోలైన ఓట్లు,179,306, పోలింగ్ బూత్ లో.260, పురుషుల ఓట్లు423, మహిళల ఓట్లు275, మొత్తం ఓట్లు 698, పోలైనపురుషుల ఓట్లు272, మహిళా ఓట్లు,186, పోలింగ్ బూత్ లో261, పురుషుల ఓట్లు249, మహిళా ఓట్లు 133, మొత్తం ఓట్లు382, పోలైన ఓట్లు, పోలైన ఓట్లు పురుషుల158, మహిళా ఓట్లు,93, పోలైనట్టు తెలిపారు. మొత్తం పురుషుల ఓట్లు1091, మహిళల ఓట్లు686, మొత్తం 1777 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలైన ఓట్లు1194 ఎన్నికల ఏ ఈ ఆర్ ఓ కే అజయ్ బాబు తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును ఉపయోగించుకున్న 86 సంవత్సరాల వృద్ధ మహిళ.గోపాలపురం మండలం హుకంపేట గ్రామానికి చెందిన హెూతా శా%శీ%తకుమారి. అప్పట్లో ఎం ఏ. ఇంగ్లిష్ లీటరసీ చదువుకున్న ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని దానిని ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.ఓటు పై ఆమెకు ఉన్న నిబద్ధతకు పలువురు అభినందనలు తెలిపారు.

## కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు కారణంలో వోల్టేజ్ సమస్య

**కౌతాళం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండలంలోని గత కొన్ని నెలలుగా లో వోల్టేజ్ సమస్య ఉన్నది.ఈ యొక్క లో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు మరియు ఈ




ఎండాకాలంలో కరెంటు సమస్య తగ్గించుటకు ఆయా ప్రాంతాల్లోనూ మూడు కొత్త 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ అధికారి ఏఈ నరసన్న తెలపడం జరిగినది. ఇప్పటినుంచి గ్రామంలోన లో వోల్టేజ్ సమస్య ఉండదని తెలియజేయడం జరిగినది ఇందులో విద్యుత్ అధికారి ఏఈ నర్సన్న, లైన్మెన్ హరి,చెన్న బసవ స్వామి పాల్గొనడం జరిగింది.

## వైభవంగా లేపాక్షి ఫౌండేషన్ సాహిత్య
# సాంస్కృతిక కళా సంబరాలు

**హిందూపురం ఫిబ్రవరి 27సూర్య న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన కొడికొండ లోని శ్రీ పంచనందీశ్వరస్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక కళా సంబరాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 80 మంది కళాకారులు నృత్యాలతో పాటలతో నాటికలతో ప్రజల్ని మైమరిపించారు, శివనామస్మరణతో కళాకారుల కళతో పంచనందీశ్వర స్వామి దేవాలయం శివనామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మొమెంటో, సర్టిఫికెట్, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ సభ్యులు వడ్డి సుధాకర్, శ్రీనివాసులు, ధనాశి ఉషారాణి, చంద్రశేఖర్ కవులు కళాకారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో
# రేపు లక్ష పుష్పార్చన

**కౌతాళం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఉరుకుంద గ్రామంలో వెలిసినటువంటి ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో రేపు అనగా అమావాస్య రోజున




లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. లక్ష పుష్పార్చనలో పాల్గొనే భక్తులకు ( దంపతులకు) రవిక స్వామి వారి ఫోటో మరియు ప్రసాదం దేవాలయం పేరు మీద ఉన్న బ్యాగులో అందజేస్తామని తెలిపారు అందువల్ల చుట్టుపక్కల గ్రామాల దంపతులు తమ యొక్క పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## కలసాలలతో శివపార్వతుల
# విగ్రహాలు ఊరేగింపు

**దేవనకొండ ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** మండలం కేంద్రంలోని స్థానిక శివాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లింగోద్భవ అనంతరం గురువారం తెల్లవారుజామున 2:30 సమయంలో వేదపండితులుపురంధరాచార్యుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ వేడుకలు నిర్వహించారు. శివపార్వతులకు పట్టు వస్త్రాలు, తాళిబొట్లు, ముడుపులు భక్తులు సమర్పించుకున్నారు. అనంతరం మంగళహారతులతో స్వామి ఉత్సవ విగ్రహమూర్తులతో పల్లకితో బాజాభజాంత్రీలతో భక్తుల సందర్శనభక్తులు ఓం నమః శివాయ అని జపిస్తూ శివన్నామస్మరణలు, వాయిద్యాలతో గోచరిస్తూ, మంత్రోచ్ఛరణతో పార్వతీ పరమేశ్వరులను పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం భక్తులకు దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న
# మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 27.సూర్య న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ



ఆదిరెడ్డి అప్పారావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ట్రైనింగ్ కళాశాలలో గురువారం ఉదయం ఓటు వేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కును గ్రాడ్యుయేట్లు అందరూ సద్వినియోగ పరచుకోవాలని ఓటు హక్కు యొక్క విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు స్థానిక టీడీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతాం

### ఉమర్ అరబిక్ పాఠశాలను మరల ఎయిడెడ్ పాఠశాలగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం

### ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**కర్నూలు ఫిబ్రవరి 27 సూర్య న్యూస్** వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని ఏపీ స్టేట్ వక్ఫ్







బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.గురువారం స్థానిక ఉస్మానియా కాలేజ్ రోడ్డు లో ఉన్నటువంటి ఉమర్ అరబిక్ పాఠశాల ప్రాంగణాన్ని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ పరిశీలించి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దవాళ్లు ముందుగానే ఆలోచించి రాబోయే రోజులలో కేవలం చదువు మాత్రమే సమాజంలో సమానత్వం తీసుకొని రాగలరని భావించి 102 సంవత్సరాల కిందటే ఈ పాఠశాలను తీసుకొని వచ్చారన్నారు.. చదువును ఉచితంగా ఇస్తే సమాజం బాగుపడుతుందన్నారు.. మహానుభావులు డాక్టర్.అబ్దుల్ హక్ గారు అంజునన్ – ఇ – ఇస్లామియా ఆర్గనైజేషన్ ను స్థాపించారన్నారు.. ఈ ఆర్గనైజేషన్ ద్వారా ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్, యునాని కాలేజ్ లు ఉన్నాయన్నారు.. విద్యారంగంలో గణనీయంగా, సాంకేతిక మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మనం కూడా మార్పు చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు... గతంలో ఇంటర్ అయిపోయిన తర్వాత ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచ్ తీసుకోవాలని ఆలోచన చేసేవారని, ఇప్పటి కాలంలో 6 వ తరగతి నుండే పిల్లవాడు ఐఐటి కి వెళ్లాలా ? నీట్ కి వెళ్లాలా ?? అనే లక్ష్యాలను వారి తల్లితండ్రులు వారి పిల్లల చిన్న వయసులోనే నిర్దేశిస్తున్నారన్నారు.. మొన్నటివరకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ సైన్స్ ఇంజనీరింగ్ లు కోర్సు లు టాప్ లో ఉండేవని ఇప్పుడు రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లు వచ్చాయని వంద మంది చేసే పని కేవలం ఒకరు మాత్రమే చేయగలుగుతారన్నారు... ఈ విధంగా మనం కూడా జీవితంలో ట్రెడిషనల్ గా కాకుండా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. ఈ ఇన్స్టిట్యూషన్ వక్ఫ్ బోర్డు డైరెక్ట్ మేనేజ్మెంట్ లో ఉన్నపటికీ స్కూల్ ను మేనేజ్ చేయడం, చదివిపించడం అనేది మాత్రం అంజునన్ – ఇ – ఇస్లామియా ఆర్గనైజేషన్ చేస్తుందన్నారు.ఈ పాఠశాల ఎయిడెడ్ పాఠశాల గా ఉండే సందర్భంలో పేదరికం పిల్లలు విద్యను అభ్యసించేవారని, తల్లిదండ్రులు పనులకు వెళితే వారి పిల్లలు పాఠశాలకు వెళ్లి అక్కడనే భోజనం చేసేవారని, పిల్లలకు ప్రభుత్వమే ఉచితంగా డ్రస్ లు , పుస్తకాలు ఇచ్చేవారన్నారు.. కానీ గత ప్రభుత్వం నాన్ ఎయిడెడ్ గా చేసినందున పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే మిడ్ డే మీల్స్, ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రస్ లు నిలిచిపోయాయని ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులను సైతం ప్రభుత్వానికి సరెండర్ చేశారన్నారు... సంబంధిత విషయాలు అన్నిటిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళి ఈ పాఠశాలకు పూర్వపు వైభవం వచ్చేలా తిరిగి ఎయిడెడ్ పాఠశాలగా తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు..ఇక్కడ విద్యార్థులు ఉర్దూ, పర్షియన్ భాషలను ఏ విధంగా చదువుతున్నారో దానితో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా తేవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో ఈ పాఠశాలలో 1000 విద్యార్థులు చదివేవారు, ఇప్పుడు ప్రస్తుతం 250 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని ఈ విద్యార్థులను గణనీయంగా పెంచే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.. మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో మరల ఈ పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకొని వస్తామన్నారు. ఈ స్కూల్ కమిటీ వారు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని కోరియున్నారని, ఇంగ్లీష్ మీడియం పెట్టడం వల్ల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ స్కూల్లో చేరే అవకాశం ఉందన్నారు. ఇందుకు గాను వక్ఫ్ బోర్డ్, ప్రభుత్వ సహకారంతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అందుకొరకు గాను ఈ కమిటీ వారు డిఈఓ కు ప్రతిపాదనలు కూడా ఇవ్వబోతున్నారన్నారు. ప్రత్యేకమైన ఫ్యాకల్టీ ఈ స్కూల్లో ఎవరైతే ఉన్నారో వారు యధాతథంగా వారి పని వారు చేసుకుంటూ ఉండవచ్చు వాళ్లు అరబిక్ నేర్పించుకోవచ్చు, పర్షియన్ నేర్పించుకోవచ్చు, దానికి దీనికి సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వము ద్వారా తెప్పించి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఆనాటి మహానుభావులు ఇలాంటి ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ పాఠశాలలో చదివి వ్యాపారవేత్తలుగా, పారిశ్రామిక వేతలుగా , ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ పెద్ద మనసుతో ఈ ఇన్స్టిట్యూషన్ ను ఆదుకోవలసిన సమయం వచ్చిందన్నారు. స్థానిక మంత్రివర్యులు కూడా ఇన్స్టిట్యూషన్ అభివృద్ధికి తోడ్పడాలని తను కోరుతానని తెలియజేశారు.అనంతరం పాఠశాల స్టాఫ్ రూమ్, వాష్ రూమ్, తరగతి గదులను పరిశీలించి అక్కడే ఉన్న పేరెంట్స్, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబీహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, అంజునన్ – ఇ – ఇస్లామియా ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న
# మండల కేంద్రాలను సందర్శన

### పోలింగ్ సరళి పై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై ఆరా

### పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే "బత్తుల" పిలుపు

**తూర్పుగోదావరి /రాజానగరం ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఎన్డీఏ శ్రేణులతో కలిసి రాజానగరం,






కోరుకొండ, సీతానగరం మండలలో నియోజవర్గ వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న మండల కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి పై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై ఆరా తీశారు.పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని "బత్తుల" పిలుపునిచ్చారు.ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని గెలుపు సునాయాసంగా అఖండ విజయంతో గెలుపునివ్వాలని సూచించారు. ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, ఎన్నికల సంఘం వారికి, పోలీసులకు సహకరించాలని శ్రేణులకు ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఎన్నికల జరుగుతున్న సీతానగరం మండల కేంద్రాలను ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఎన్డీఏ శ్రేణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి సీనియర్ నేతలు పలువురు ఆయా పార్టీల కార్యకర్తలు, పట్టబద్రులు పాల్గొన్నారు.

## రూ.1 కోటి 75 లక్షలతో ఎల్లార్తి షేక్షావలి,శాషావలి దర్గాల
# టెండర్ దక్కించుకున్న బి. మల్లికార్జున

### 11 నెలల 15రోజుల కాలం వ్యవధి మాత్రమే

**హొళగుంద ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** ఎల్లార్తి షేక్షావలి షాషావలి దర్గాల టెండర్ను ఎల్లార్తి బి. మల్లికార్జున దక్కించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం విజయవాడలోని వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయంలో సీఈవో మహమ్మద్ అలీ సమక్షంలో జరిగిన టెండర్ లో వారు పాల్గొన్నారు. ఇందులో కేవలం రెండు టెండర్లు మాత్రమే వచ్చాయని, అందులో మొదటిది బి. మల్లికార్జున ఒక కోటి 75 లక్షలు టెండరు వేయగా, రెండవ టెండరుగా షాపీర్ 95 లక్షలకు టెండర్ వేశారన్నారు. అయితే ఈ టెండర్ లో ఎక్కువ ధర మొత్తం వేసిన బి మల్లికార్జున కు టెండర్ను వక్ఫ్ బోర్డు అధికారులు ప్రకటించారని తెలిపారు. ఈ టెండర్ కేవలం 11 నెలల 15 రోజులకు మాత్రమే పరిమితి





ఉంటుందని వక్ఫ్ బోర్డు అధికారులు తెలిపారని టెండర్ను దక్కించుకున్న మల్లికార్జున చెప్పుకొచ్చారు. దర్గాల టెండర్ను దక్కించుకున్న మల్లికార్జున దర్గాల నిర్వహణలో భాగంగా రెండు దర్గాలు, 36 రూముల బాడుగ, టెంకాయ, ఫాతిహాలు, చదివింపులు, మొక్కుబడుల తీర్చుకునే విషయంలో క్షౌరం, మరియు ఇతర రెండు దర్గాలకు సంబంధించిన వాటి నిర్వహణ మొత్తం టెండర్ దక్కించుకున్న మల్లికార్జున కే సంబంధమని ఆయన పేర్కొన్నారు.హుండి మరియు గొర్రెలతో జుబా చేసి పూజలు నిర్వహించటం వక్ఫ్ బోర్డుకు సంబంధమని ఆయన తెలిపారు. ఈ టెండర్ నిర్వహణ కార్యక్రమంలో ఎల్లార్తి గ్రామస్తులు జిపి మహబూబ్ బాషా, లింగప్ప, శశికాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి

### పేరాబత్తుల రాజశేఖరం అఖండ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం...బీజేపీ అధ్యక్షులు ఇనకోట బాపన్న దొర

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 27సూర్య న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అఖండ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోట బాపన్న దొర అన్నారు. మండల బీజేపీ నాయకులు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించి, పోలింగ్ ప్రక్రియనా పరిశీలించారు. పట్టభద్రులు అందరూ తప్పనిసరి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మెరుగుపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్ట్ మట్టా మంగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకట రెడ్డి, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరావు ,



బత్తుల వెంకన్న బాబు ఉపాధ్యక్షులు, బత్తుల నానాజీ గారు,ఉంగరాల ఆదివిష్ణు, ఉంగరాల మణిరత్నం, ప్రగాఢ ప్రభ, సతీష్ నరేష్, గణేష్, అడపా దొరబాబు, అడపా సతీష్, ఉపాధ్యక్షులు అంబటి ప్రసన్న, గుట్టెం దొరబాబు, కంబాల త్రిమూర్తులు, సుభద్రా సత్యవతి, కృష్ణ, కార్యదర్శి కంది గట్ల మూర్తి,బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 28 ఫిబ్రవరి, 2025

### రద్దీగా జనసంచారం ఉన్న ప్రాంతం లో

# పొంచి ఉన్న ప్రమాదం

**కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెట్టు**

**గిద్దలూరు :** ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో మండల తహసిల్దార్ ఆఫీస్ వెనుక వైపున ఒక చెట్టు ఎండిపోయి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. ఈ మార్గం గుండా



జిల్లా పరిషత్ హైస్కూల్ బాలిక విద్యార్థులు, పెద్ద మసీదుకు నమాజ్ చదివేందుకు వచ్చే ముస్లింలు, రైల్వే స్టేషన్ కు రాకపోకలకు వచ్చే ప్రయాణికులు, నంద్యాలకు బస్సులకు వెళ్లి వచ్చే ప్రయాణికులు, పెద్ద మసీదు కాంప్లెక్స్ లోని వ్యాపారులు, పట్టణంలోని ప్రజలు ఈ మార్గం గుండానే ఎక్కువగా తమ రాకపోకలను కొనసాగిస్తుంటారు. అయితే ఈ ఎండిపోయిన చెట్టు అకస్మాత్తుగా కూలిపోతే పెద్ద ప్రమాదమే పొంచి ఉంది. ఈ చెట్టు క్రింద నుండే విద్యుత్ వైర్లు విద్యుత్ ప్రసరిస్తూ ఉన్నాయి. చెట్టు కూలి ఆ విద్యుత్తు వైర్లు తెగిపోతే ఆ విద్యుత్ వైర్ల ద్వారా ప్రసరించే విద్యుత్ షాక్ వలన చాలా మందికి పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎండిపోయిన ఆ చెట్టును తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గిద్దలూరు ప్రజలు కోరుకుంటున్నారు.

### గిద్దలూరు సబ్ జైల్ ను తనిఖీ చేసిన

# ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి

**గిద్దలూరు :** గిద్దలూరు సబ్ జైల్ ను తనిఖీ చేసిన ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఇంచార్జి కార్యదర్శి యస్.హేమలత. విచార ణలో



ఉన్న ఖైదీల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడగలుగుతున్నారా, లేదా అని విచారించారు. స్టోర్ రూమ్ ను, వంటరూమును మరియు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వారిపై ఉన్న కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన వారికి మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదిని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. మేరీ సారా దానమ్మ, సబ్ జైల్ సూపరిండెంట్ పి. రవీంద్రనాథ్, న్యాయవాది ఎన్. అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధ నరావు మరియు విచారణలో ఉన్న ఖైదీలు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ గంగా పార్వతీ సమేత స్కందపురి సోమేశ్వర స్వామివారిని

# దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు :** కందుకూరు పట్టణంలోని మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగా పార్వతీ సమేత స్కందపురి సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని











దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు . ముందుగా ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.. స్వామి వారి దర్శనానంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అందజేశారు. ఎమ్మెల్యే ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామి వారి దర్శనం తీర్థప్రసాదాలు అందేలా చూడాలని ఆలయ అధికారులు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పిడికి టి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, ముచ్చు వేణు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

### మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా

# ప్రత్యేక పూజలు నిర్వహహించిన ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన్

**ఒంగోలు :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని సంతపేట ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో కుటుంబ సమేతంగా పాల్గొన









టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రజలపై ఆ పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ.. ప్రకాశం జిల్లా ప్రజలందరకీ "మహా శివరాత్రి" శుభాకాంక్షలు తెలియచేశారు.

# శ్రీశైలంలో వైభవంగా భ్రామరీ సమేత మల్లన్న రథోత్సవం

**పరవశించిన భక్తకోటి.. హొరెత్తిన ఓం నమఃశివాయ నినాదం...స్వామిఅమ్మవార్లకు కనుల పండువగా తెప్పోత్సవం**

శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 27 సూర్య న్యూస్ : శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక



భరితంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు స్వామిఅమ్మవార్లకు రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయం ముందు ఉన్న గంగాధర మండపం వద్దకు మేళతా ళాలతో తోడ్కొని వచ్చారు. రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు నిర్వహించారు. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నంరాశి) సాత్వికబలిగా సమర్పించడం జరుగుతుంది. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. రథోత్సవాన్ని పురస్కరించుకొని బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్, మొదలైన 11 రకాల పుష్పాలతో రథాన్ని అలంకరించాయి. అనంతరం ఉత్సవమూర్తులను రథంలో ఉంచి పూజలు చేశారు.

కార్యనిర్వాహణా ధికారి ఎం. శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు దేవస్థానం అధికారులు



రథోత్సవ పూజల్లో పాల్గొన్నారు. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు రథోత్సవం రమణీయంగా సాగింది.



రథంలో విహరిస్తున్న భ్రామరీసమేతే మల్లికార్జున స్వామిని భక్తులు కనులారా దర్శించుకుని నీరాజనాలు సమర్పించారు. ఓల సమశివాయ శంభోశంకర అంటూ.. భక్తులు పరమేశ్వరుడిని కీర్తించారు. రథోత్సవం ముందు కళాకా రుల నృత్యాలు, కోలాబాలు, డప్పువాయిద్యాలు, కళారూపాలు, గౌరవయ్యల నృత్యాలు, భాజాభజం త్రీలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**తెప్పోత్సవం :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్క రించుకుని గురువారం రాత్రి 8.00గం.లకు



శ్రీస్వామిఅమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ పుష్కరిణి వద్ద ఈ తెప్పోత్సవ కార్యక్రమం జరిపించారు. ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించారు. తరువాత ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురం నుండి పుష్పాలంకృత పల్లకీలో ఊరేగింపుగా తోడ్కొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలను నిర్వహించారు. తరువాత మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతో శాస్త్రోక్తంగా ఈ తెప్పోత్సవం నిర్వహించబడింది. కాగా వివిధ రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందించారు. తెప్ప అలంకరణకుగాను ఎరుపుబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, గులాబీలు, కనకాంబరం, ఆస్టర్, జబ్రా, గ్లాడియోలస్, ఆర్కిడ్స్, మొదలైన పుష్పాలను వినియోగించడం జరిగింది. తెప్పోత్సవాన్ని దర్శించుకోవడం వలన శ్రేయస్సు కలుగుతుంది. శత్రుబాధలు తొలగిపోతాయి. కోర్కెలు నెరవేరుతాయి. ముఖ్యంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.

### శివభక్తులకు బౌన్స్ కూల్ డ్రింక్స్ పంపిణీ చేసిన

# నూగుల తిలక్ మరియు చెంచు రెడ్డి

**ఎస్ఆర్ పురం..** ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ పరిధిలో శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయం కు వచ్చే భక్తులకు బౌన్స్ కూల్ డ్రింక్స్ ను బౌన్స్ కూల్ డ్రింక్స్ అధినేత నూగుల తిలక్ ఎంఎన్ సి అధినేత చెంచు రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు.. ఆత్మ లింగేశ్వర



స్వామి ఆలయానికి వచ్చే భక్తులు ప్రతి సంవత్సరం శివరాత్రికి ఉచితంగా పంపిణీ చేయగలమని తెలిపారు.. బౌన్స్ కూల్ డ్రింక్ త్రాగితే మరింత ఉత్సాహం,ఉత్తేజం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.సి ట్రేడర్స్ అధినేత చెంచు రెడ్డి, శేఖర్, గంధమనేని నరేష్ చౌదరి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### నివాస గృహాలమీద వెళ్లే 11కెవి

# విద్యుత్ లైన్ తొలిగింపు

**ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన మట్టం శ్రావణి రెడ్డి,స్థానిక ప్రజలు**

**గూడూరు :** చెన్నూరు గ్రామంలోని మొదటి హరిజనవాడ నివాస గృహాలమీద ఎంతో కాలంగా 11కెవి విద్యుత్ లైన్ వెళ్లడంతో ప్రతిరోజు భయం గుపెట్లో ఉండే ప్రజలకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చొరవతో 11కెవి విద్యుత్ లైన్ తొలి గించారు. ఈసంద ర్భం గా తిరుపతి పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకొని వారి కష్టాలను తీర్చే మనసున్న నేత మన గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అని ఆమె కొనియాడారు. ఈ కార్య క్రమంలో తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి చెన్నూరు కృష్ణమూర్తి, బూత్ కన్వీనర్ కోలా అశోక్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### రాచర్ల మండలము సత్యవోలు గ్రామంలోని

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం

**గిద్దలూరు రాచర్ల :** శివరాత్రి సంధర్భంగా రాచర్ల మండలం లో సత్యవోలు గ్రామం లో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ని దరచించుకున్న భక్తులు .స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం తీర్థ ప్రసాదలు సేకరించిన భక్తులు



### బేస్తవారిపేట మండలము మోక్ష గుండం గ్రామంలోని

# శ్రీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం

**గిద్దలూరు :** శివరాత్రి సంధర్భంగా మండలం లో మోక్ష గుండం గ్రామం లో కొలువై ఉన్న శ్రీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం లో భక్తులు విరివిగా. పాల్గొని స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం తీర్థ ప్రసాదలు సేకరించిన భక్తులు .

### శివరాత్రి పురస్కరించుకొని గిద్దలూరులోని

# శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి వారి దేవస్థానం

**గిద్దలూరు** శివరాత్రి సంధర్భంగా గిద్దలూరు లోని కొలువై ఉన్న శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి దేవస్థానం లో భక్తులు అధిక సంఖ్య లో . పాల్గొని స్వామి వారిని దర్శించు కొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం తీర్థ ప్రసాదలు సేకరించిన భక్తులు .

### నా(నే)డు నిధులు లేక ప్రశ్నార్థకంగా మారిన

# పాఠశాల భవన నిర్మాణం...?

**నిధులు లేమి..భవన నిర్మాణం సంగతి ఏమి..?**

**పిఎం శ్రీ నిధులతో మరికొన్ని పనులు...!...నాణ్యత పాటించడం లేదంటున్న ప్రజలు..?**

**హొళగుంద ఫిబ్రవరి 27 సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే నాలుగు మాధ్యమాలు కలిగి రెండు వేలకు పైగా విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా కర్నూలు జిల్లా హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందింది.ఈ పాఠశాల నందు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలకు గత ప్రభుత్వం నాడు - నేడు పథకం ద్వారా అదనపు గదులు నిర్మాణం చేపట్టుటకు రూ.2.32 కోట్ల నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపారు.గత ప్రభుత్వం పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు మొదటి విడతగా రూ.1.10 కోట్లు నిధులు మంజూరు చేయడంతో ఆ నిధుల ద్వారా అరకొరగా భవన నిర్మాణాలు చేపట్టడంతో ఆ భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వము నిధులను మంజూరు చేయనుందా.నిధుల లేమితో.. అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవన నిర్మాణాలు పూర్తికానున్నాయా.అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోతే భవన నిర్మాణాలు, ప్రభుత్వం మంజూరు చేసిన 1.10 కోట్ల నిధులు వృధాగా నీరు గారే పరిస్థితి నెలకొంది. అరకొరగా నిర్మాణం చేపట్టిన పాఠశాల అదనపు భవన



నిర్మాణాలకు జిల్లా సంబంధిత అధికారులు దృష్టి సారించి నిధులు మంజూరు చేసి పాఠశాల భవనాలను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకంలో ఎంపిక కావడంతో పీఎం శ్రీ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు మరో 63 లక్షల అదనపు నిదులను మంజూరు చేయడం జరిగింది. ఆ నిధులలో 23 లక్షల రూపాయలతో పాఠశాలలో గ్రంథాలయ భవనం నిర్మాణ పనులు జరగుతున్నాయి. నూతనంగా నిర్మాణం చేపడుతున్న గ్రంథాలయ భవనం నాణ్యత లోపించిందని భవన నిర్మాణానికి వేసిన పిల్లర్లకు నాణ్యత లోపించడంతో సిమెంట్ పూతలతో భవన నిర్మాణం సాగుతుందని సంబంధిత అధికారులు భవన నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న గ్రంథాలయ భవన నిర్మాణ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ ను వివరణ కోరగా భవన నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మాణం చేపడుతున్నామని సిమెంట్ ఒక్కటే ఓపిసి సిమెంట్ వాడడం లేదని సమాధానం ఇచ్చారు. నిధులు లేక అర్థాంతరంగా ఆగిన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించి నిధులు మం జూరు చేసి, తరగతి గదులను అందుబాటులోకి తీసుకోరా వాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.